# ఉదయిని





ఎప్పుడు శాంతి ??
కాడిపట్టి దున్నే కర్షకులా
కండలు పంచిచ్చే కార్మికులా
కష్టాలమ కడముట్టించే
రామరాజ్యము వచ్చిననాడే
శాంతి !

విశాలాంధ్రలో విజయవంతముగ ప్రదర్శింపబడుచున్నది!

వినోదా వారి

# శాంతి

దర్శకత్వం
వేదాంతం రాఘవయ్య

* *

చంద్రకుమారి
సావిత్రి.. సి.హేమలత
డా॥ టి.వి.సుబ్బారావు
రామచంద్రకాశ్యప
అరణి.. పేకేటి



సంగీతము సుబ్బరామన్... రచన కొవ్వలి... పాటలు సముద్రాల jr. ... ఛాయ రంగా ... కళ వాలి, గోడ్గాంకర్

MATA

ఆంధ్ర సీడెడ్ నైజాం పూర్ణా రిలీజ్

వివరాలకు వినోదా పిక్చర్స్ మద్రాస్-17




ఆంధ్ర సీడెడ్ నైజామ్
మైసూర్ & కూర్గు
ఇతర వివరాలు

ది పూర్ణాపిక్చర్స్ లిమిటెడ్ విజయవాడ
డ్రీమ్‌లాండ్ పిక్చర్స్ కార్పొరేషన్, బెంగుళూరు
భరణీ పిక్చర్స్—మద్రాస్—17

# ఉదయిని

అభ్యుదయ పక్ష పత్రిక

సంపాదకుడు · తుమ్మల వెంకటరామయ్య

సంపుటి 1 | 1 మార్చి 1952 | సంచిక 4—5


## శ్రీశ్రీని ఎన్నుకోండి



మద్రాసు ఉత్తర పట్టభద్రుల నియోజకవర్గంనుండి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీ శ్రీ) లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు పోటీ చేస్తున్నారని విని ఎంతో సంతోషిస్తున్నాం. మేమేగాదు, కవులూ, రచయితలూ, సారస్వతాభిలాషులూ, మేధావులూ, యావదాంధ్ర ప్రజానీకమూ హర్షిస్తున్నారు కారణం? ఇంతవరకూ మద్రాసు శాసనసభకు ఒక కవి -శ్రీశ్రీ లాంటి మహాకవి, - ప్రజాకవి ఎన్నుకోబడలేదు. శ్రీశ్రీ లాంటి శాసనసభ్యులున్ననాడు ఇదివరలోవలె పత్రికలపైన, వాఙ్మయంపైన నిరంకుశదమన విధానం స్వైరవిహారం చేయలేదు.

గతంలో మన మంత్రులలో కొందరు పేరుకు రవీంద్రుని

(మిగతా 47 వ పేజీలో)

# శ్రీ శ్రీ

— ఆరుద్ర —

శ్రీ శ్రీ అనేమాట సాధారణంగా ఆంధ్రుడి చెవిని పడిన వెంటనే అతడి మనస్సులో "మరోప్రపంచం" అనే పాటే అన్నిటికన్నా ముందుగా వినబడు తుందని నాకు నేను హెచ్చరిక చేసుకొన్నాను శ్రీ శ్రీ కవిత్వానికి ప్రతినిధిగా అతని "మహాప్రస్థానం" గీతావళే మనముందు నిలబడడానికి కారణం ఏమిటి? ఈ గీతికల సంపుటానికి ముందు ఓ పదేళ్లు ఆ తరువాత పదేళ్ళాయి శ్రీ శ్రీ రచన లనేకంఉన్నా ఈ ఒక్క గీతావళే మనకి స్ఫురణకి రావడంలో విశేషం ఏమిటి?

ఈ ప్రశ్నలకి సముజాయిషీ చెప్పుకొన్న మీదనే శ్రీ శ్రీ జీవిత చరిత్ర రచనకి పూనుకోవాలని గుర్తించేను.

మహాప్రస్థానం గీతాలన్నీ అతను కిందటి దశాబ్దంలో రాశాడు అవి అణగారిన ఆర్తులూ, చల్లారిన సంసారాలూ, దగాపడిన యువకులూ ఒక కొత్త ప్రపంచంకోసం ఎదురుచూస్తున్న రోజుల తోరణాలు. ప్రపంచంలో ఆరోవంతు భూతల స్వర్గంగా ఉంటూ ఉంటే మనం ఇంకా ఈ చీకటిలో రొంపిలో దేవులాడవలసిదేనా? అని పీడిత దేశాలలోని తాడితులు తర్కించుకొంటున్న రోజులవి. మన దేశంలో ఒక సత్యాగ్రహం విఫలమై నైరాశ్యం ప్రజలలో అలముకున్న రోజులవి. సామ్రాజ్యవాదులూ, ధనిక స్వాములూ పగ్గాలు బిగించి కిందివారిని దోచుకొని స్వారిచేస్తున్న రోజులవి నిరుద్యోగం అందర్నీ కాల్చుకు తింటున్న రోజులవి

ఈ వేదనలనీ రోదనలనీ శ్రీ శ్రీ తన గీతాలలో ప్రతిబింబింప చేశాడు. అయితే సమాజ జీవితాన్ని యదార్థంగా ప్రతిఫలింప చేసినంత మాత్రాన ఏ కవీ కృతకృత్యుడు కాలేడు. కవి ఆనాటి జీవితాన్ని తన రచనలో చిత్రించి అభివృద్ధికి సరైన త్రోవలు చూపెట్టాలి. హృదయంలో చొచ్చుకునే సందేశం ఇవ్వాలి.

శ్రీ శ్రీ కవిత నిండా రకరకాల మనుష్యులున్నారు. ఏళ్లు ముదిరి కీళ్లు కదలి ఆరిన కుంపటిలాంటి వర్షీయసులూ, నెత్తురు మండే శక్తులు నిండే సైనికులూ, కూటికోసం గుడ్డకోసం పట్టణాలకి చేరుకునే రైతుబిడ్డలూ, కూలివాని నుదుట చెమట మహారాజు మనీ పర్సు మాయ అనే మిథ్యావాదులూ, మనదీ ఒక బ్రతుకేనా? అని ప్రశ్నించుకొని జీవఫలం చేదువిషం అని తేల్చుకొన్న నిరాశావాదులూ,కష్టం చాలక కడుపు మంటచే తెగించి

సమ్మెలుకట్టే కార్మికులూ ఎందరో రకరకాల మానవు లున్నారు

వీరందరికీ తాము ఎలాంటి నరకంలో జీవిస్తున్నారో శ్రీశ్రీ చూపెట్టాడు వాళ్లంతా పాల్గొనే బీభత్సరస ప్రధానమైన జీవితాన్ని వాళ్లకే ప్రదర్శించాడు అయితే "ఈ బాధలు అనవసరం మనం సుఖంగా బతకగలం" అని ఒకే ఒక్క సందేశం ఇచ్చాడు,

"పతితులార !
భ్రష్టులార !
బాధాసర్పదష్టులార !
దగాపడిన తమ్ములార !
మీరంతా ఐక్యమై
"రారండో రండో రండి"

అని పిలుపు ఇచ్చేడు. పాపపంకంనుండి పద్మాలు పుట్టించిన" యన్మహా "కార్మిక స్వర్గం" పిలుపు తాను విన్నాడో తన్మహా రాజ్యం కోసం "పదండి ముందుకు" అని వీళ్లందర్నీ నడిపించేడు చివరకు జగన్నాధుని రథచక్రాల ఆగమనం చూశాడు. తన సోదరుల నందర్నీ పిలిపించి.

"ఈ లోకం మీదేనండి
ఈ రాజ్యం మీరేలండి"
అని సందేశం ఇచ్చేడు.

"స్వాతంత్ర్యం, సమభావం, సౌభ్రాత్రం, సౌహార్దం పునాదులై ఇళ్లలేచి జనావళికి శుభంపూచి—జగమంతా జయిస్తుందీ" అని కవి చెపుతున్నా

"నిజంగానే నిఖిలలోకం
నిండుహర్షం వహిస్తుందా?
మానవాళికి నిజంగానే
మంచికాలం రహిస్తుందా?"

అనే సందేహ జీవులు పెదవి విరుస్తున్నారు. వాళ్లని చూసి శ్రీ శ్రీ

"ఈ స్వప్నం నిజమవుతుంది.
ఈ స్వర్గం రుజువవుతుంది"
అని హామీ ఇచ్చేడు

అందుకే-మన యెదుటనున్న నరకాన్ని చిత్రించి మనం కలలుకనే స్వర్గానికి దారి చూపుతున్నందుకే—శ్రీ శ్రీని తలచుకొన్నప్పుడు మనకు "మహా ప్రపంచం" పాటే జ్ఞప్తికొస్తుంది.

అయితే ఇలా ఆ "వ్యధార్త జీవిత యధార్థ దృశ్యం" శ్రీ శ్రీ ఎలా చిత్రించ గలిగేడు అనే మరో ప్రశ్న బయలుదేరుతుంది. సమాధానం కోసం అతడి జీవితాన్ని పరిశీలిద్దాం, రండి

శ్రీ శ్రీ జననం 1910 వ సంవత్సరంలో ఆయేడే కవిబ్రహ్మ గురజాడ కృతకభాషని పాషాణచ్ఛందస్సుకి ద్వైవిడీమన్నా చెప్పి ప్రజల అందుబాటులో ముత్యాల సరాలు సవరించేడు. ఆ యేడాదే బరంపురంలో అర్థం లేని కులభేధాలకి స్వస్తిచెప్పి, అనవసరమైన ఆచారాలికి తిలోదకాలిచ్చి అభ్యుదయ కాములు నానా వర్ణ సహపంక్తి భోజనం చేశారు, వివిధ దేశాలు ఒక ప్రపంచ యుద్ధానికి తయారవుతున్నాయి. ఈ సంస్కరణల సంఘటనల వాతావరణంలో శ్రీ శ్రీ అనే శిశువు జీవితం ప్రారంభమయింది

అతి చిన్న వయస్సులోనే అక్షరాభ్యాసం అయిన ఏణ్ణర్ధానికే శ్రీ శ్రీ తన తొలి రచన చేశాడు. అదొక కందపద్యం దానిలో యతి ప్రాసలూ, గణాలూ ఏవీలేవు. ఒక పొట్టి పాదం, ఒక పొడుగు పాదం-ఈ విధంగా నాలుగు పాదాలు సరిపెట్టుకొని కందం చెప్పి కవి ననిపించుకున్నాడు. తన తొలిపద్య రచన తర్వాత శ్రీ శ్రీ అనేక నాటకాలు వ్రాసి వాటినిండా ఇలాంటి కందాలే నింపేడు

ఈ వెర్రిరాతలు చూసి కుర్రాడిని సరైన త్రోవలో పెడదామని రమణయ్య మాష్టరు గారూ (శ్రీ శ్రీ తండ్రి గణిత శాస్త్రజ్ఞుడు) సులక్షణసారాన్ని చదవమని ఇంకొకరూ సలహా యిచ్చారు. అదీ శిరసావహించాడు శ్రీ శ్రీ

తర్వాత ప్రబంధాలు కొనీ, తెచ్చీ చదవడం మొదలెట్టాడు మనుచరిత్రని కూడబలుక్కొన్నాడు. శ్రీనాథుణ్ణీ, రామకృష్ణకవినీ అవగాహన చేసుకొనేందికి ప్రయత్నించాడు. వాళ్ల ఒరవడిని పద్యాలు రాసిందికి ప్రయత్నించాడు పదేళ్లు నిండని కుర్రాడి కవిత్వం ఎలా ఉంటుందో అలాగే ఉండేవి ఆ పద్యాలు. శ్రీ శ్రీ కవితావృక్షం అప్పుడే విత్తనంలోంచి వస్తున్నది వేరు ఇంకా జీవితంలోని ఖనిజ ద్రావణాలని పీల్చే శక్తిలో లేదు. ప్రబంధాల బీజదళాలలోని ఆహారాన్నే ఉపయోగించుకొని శ్రీ శ్రీ రచన చేశాడు.

ఈ పద్యరచన ఇలా సాగుతూ ఉండగానే శ్రీ శ్రీ వెంకట పార్వతీశ్వర కవుల నమూనా తీసుకొని అపరాధ పరిశోధక నవలలు వ్రేనడం మొదలుపెట్టాడు. ఆకుపచ్చ సిరా వాడుతూ అనేకమంది హంతకాంతక చక్రవర్తులను సృష్టించాడు కాలూరాయి అనే డిటెక్టివు నవల వస్తుందన్న ప్రకటనచూసి అ నవల ఇంకా బైటికి రాకముందే అలాంటి పేరుతో ఒకటి రాసి ముగించాడు శ్రీ శ్రీ. (దానిపేరు "గోకులాయి".అన్ని తొలిరచనల లాగే అదీ హరించుకుపోయింది )

అతనికి ఎనిమిదేళ్లు రాగానే ఒక ప్రపంచ యుద్ధంలో అలిసిపోయి దేశాలు సంధిపత్రాల మీద సంతకాలు పెట్టాయి. విశాఖపట్టణంలో ప్లేగువ్యాధి అలముకుంది ప్లేగుకి భయపడ్డ అన్ని కుటుంబాలలాగే శ్రీ శ్రీ తన మేనబావలతో దిమిల అగ్రహారానికివలసపోయేడు. అప్పుడు అతనికి పల్లెటూళ్లు సయించలేదు కారణం పట్నవాసాలలోని దరిద్రమేకాక పల్లెటూళ్ళలోని అజ్ఞానంకూడా ఉంది.

1919 లో శ్రీ శ్రీ "వీరసింహ విజయ సింహులు" అనే నవల ఒకటి రాశాడు. ఇందుకు ప్రోద్బలం అతడు జగన్మిత్ర సమాజపు నాటకాలలో బాలపాత్రలు వేసేవాడు. ఆ రోజుల్లో ప్రతి ఆంధ్రుడూ తానొక రసపుత్ర వీరుణ్ణి అనుకునేవాడు నాటకాలు ఈ భావాన్ని ప్రజల్లో పోసేవి "రసపుత్ర విజయం" అనే నాటకంలో శ్రీ శ్రీ అజితసింహుడి పాత్ర వేసేవాడు. రాజపుత్ర వీరులతో ఆరావళీ పర్వతాలనీ, పవిత్ర హిందూభూమినీ చిత్రించి శ్రీ శ్రీ అన్నాడు హైందవుల నుద్బోధించిన ప్రబోధంలో తన వాటాని పూర్తిచేశాడు.

శ్రీ శ్రీ కి పదేళ్లు నిండేయి. ఏ.వి.యన్. కాలేజీ హైస్కూల్లో చేరాడు. అప్పటికత

నీలో పారే కవిత ఒక దారిని పడ్డాది. పద్యం వ్రాసి, గణవిభాగంచేసి, "అమ్మయ్య అన్ని గణాలూ పడ్డాయి అప్పకవి మరి దెబ్బ లాడడు" అనుకోడం పోయింది యతిప్రాస లకి తణుకుకోవడం అయిపోయింది. అతని కవితావృక్షం మెల్లిగా వేరుతన్నడం ప్రారం భించింది

1920 లో సాహితీసమితి రాజ్యానికి వచ్చింది. శ్రీ శ్రీ సమితిలోని కొందరిని ఆరాధ్య దేవతల్ని చేసుకున్నాడు వాళ్లు ఎగు మతి చేసిన నల్లమందుకి తనూ కొంత ఆర్డరు ఇచ్చాడు. కాటూరి నరసింగరావుతో, నారా యణబాబుతో కలిసి కవితావ్యాసంగం చేస్తూ ఉండేవాడు. కాటూరి, వెంకట పార్వతీశ్వర కవుల కాలిబాటను సుదీర్ఘమైన ద్విపదమాలి కలూ, గీతమాలికలూ వేస్తూఉంటే, శ్రీ శ్రీ క్లిష్ట కష్టప్రాసలు వెతుక్కొని సాముగరిడీలకు తయారవుతూ ఉండేవాడు.

సమాసాలు సీలలు బిగించినట్లు కట్టు దిట్టంగా ఉండేవి. సాహితీ సమితిలోని కొందరు ఆరాధ్య దేవతలు ఉత్సవ విగ్రహా లయిపోయారు శ్రీ శ్రీ తన గుండెల్లో కొత్త దేవతల్ని నిలుపుకున్నాడు. కాటూరి, కాపీ పుస్తకాల్లోకూడా వసుచరిత్ర రాయప్రోలు అబ్బూరీ పరవళ్లు పెట్టారు. కాటూరి శ్రీ శ్రీ కలిసి వృత్త రహస్యాలను పరిశీలిస్తూ ఉండే వారు. ఇప్పటికి శ్రీ శ్రీ కవితావృక్షం పూర్వ గ్రంథాలలో బాగా నాటుకుంది

అది 1925 వ సంవత్సరం. శ్రీ శ్రీ కి వివాహమైన యేడు.

శ్రీ శ్రీ తన వివాహానికిముందు "పరిణయ రహస్యం" అనే అపరాధ పరిశోధక నవలిక రాసి ప్రచురించాడు. అప్పటితో అతని వచన రచన తాత్కాలికంగా ఆగిపోయింది

1926 లో పురిపండా అప్పలస్వామీ, వడ్డాది సీతారామాంజనేయులూ, శ్రీ శ్రీ కలిసి కవితా సమితి స్థాపించారు దానిలో విశాఖ జిల్లా కవులంతాచేరి సాహితీ సమితి సరుకుతో సరితూగే మత్తు పదార్థాల్ని తయారుచేసి దేశ మంతటా సరఫరా చేస్తూఉండేవారు.

అవి కృష్ణశాస్త్రి కవిత్వానికి, స్థానం నాట కానికీ, సైలెంట్ సినిమాలకీ, ఫుట్‌బాల్ ఆట లకీ రోజులు. శ్రీ శ్రీ కి వీటన్నిటిమీదా మోజు. ఈ జాబితాలో విశ్వనాథ శిల్పాన్ని కూడా చేర్చుకొని "ప్రభవ" అనే పేర గ్రంథ రూపేణా అచ్చువేసిందికి తగినన్ని పద్యాలు రాశాడు.

పురిపండా పరిచయ వాక్యాలతో "ప్రభవ" అచ్చయింది. "ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక" దాన్ని అనుకూలంగా విమర్శించింది "భారతి" లో కొంపెల్ల జనార్దనరావు ఒకటి రెండు మాటలతో కొప్పడి ఊరుకున్నాడు ఆయన అన్నట్టు "ప్రభవ"లో సార్థకతకంటె సమాస తత్పరత హెచ్చు. ఉదాహరణ కొక్క పద్యం.

"ఎఱుఁగవే నన్ను లోకభీకర మహోగ్ర
ఫణి విషస్ఫీత మృత్యు రూపిణిగ నీవు?
నీ హృదంతర సదన సంస్థిత కరాళ
శిఖి శిఖాచ్ఛట నని గ్రహించెదవొ లేవొ?
భీప్రద క్రకచోగ్ర దంష్ట్రా ప్రభూత
విస్ఫుర త్తేజమునఁ దాండవించు నన్ను
మృత్యు దేవతగా మది నెఱుఁగ్గ లేవొ?"

ఈ నమూనా చాలు. అయితే శ్రీ శ్రీ కవితావృక్షం అప్పటికి పెరటిగోడ అంత ఎత్తే పెరిగింది పెరటిలో ఉన్న వాతావరణం తప్ప మరేదీ కనబడలేదు. తక్కిన అందరు కవుల్లాగే అతడూ "దంత ప్రాకారం" లోనే కూర్చున్నాడు. అయితే "ప్రభవ" రచన అతనికొక ఉపకారం చేసిపెట్టింది. పదస్వరూపాన్ని అతడు క్షుణ్ణంగా బోధపరచుకున్నాడు. "దరులొరసిపారుగాంగ నిర్ఝరిణికరణి—క్రేళ్లు రుకు లేడివలె త్రుళ్లులాడు" కవిత్వం రచించిందికి తగిన సరంజాం అతడు సిద్ధపరచుకున్నాడు.

1928 లో "ప్రభవ" పూర్తయాక బి. ఎ చదువుకి మద్రాసు చేరుకున్నాడు అక్కడ మొట్టమొదటిసారి కొంపెల్ల జనార్దనరావుతో పరిచయం ఏర్పడ్డాది. అతనితో కలిసి హైకోర్టు, ట్రిప్లికేన్ సముద్ర తీరాలలో ఆత్మ పరీక్ష చేసుకున్నాడు. "ఈ గీతానికి కృష్ణశాస్త్రి. ఈ పద్యానికి విశ్వనాధ, ఈ వృత్తానికి ఇద్దరూ influence" అని తమ్ముతాము మోసగించుకొనకుండా తీవ్రంగా పరీక్షించుకున్నారు. తమ రచనలన్నీ second-rate poetry అని తేల్చుకున్నారు. ఇద్దరూ సొంత గొంతుకలని వెదుక్కుందామని బయల్దేరారు.

1929 లో శ్రీ శ్రీ సుప్తాస్థికలురాసి తన జీవిత కావ్యంలో ఒక అశ్వాసాంతానికి వచ్చాడు ఒక కుబుసం విడిచాడు.

1930 లో టైఫాయిడ్, సరిగ్గా 63 రోజులు మంచం పట్టాడు, 1931 లో మద్రాసు వెళ్లి బి. ఏ. (జంతుశాస్త్రంతో) పూర్తిచేసి విశాఖ పట్టణానికి వచ్చాడు, శ్రీ శ్రీ లో ఆకలి యుగం ప్రారంభించింది. జనార్దనరావు మైత్రిలో మద్రాసులోని ఆంగ్లకవితా వ్యాసంగంతో అతనిలో "ప్రభవ" ఫక్కీ ప్రాభవం పోయింది. "ఎఱుక పడరాని ఎచటికో ఎగసి" పోకుండా భువికి దిగివచ్చాడు. తన పెద్దబాల శిక్షని మళ్లీ తీసి చదువుకున్నాడు. "వడ్డించిన విస్తరిలాంటి జీవితాలవాళ్లకి" తుఫానులో తడిసిన జడిసిన జీవితాలవాళ్లకీ మధ్య ఉండే వ్యత్యాసం అతడికి బోధపడింది

విద్యాభ్యాసం పూర్తిచేశాడు కాబట్టి ఏదో ఒక ఉద్యోగంలో చేరాలి కాబట్టి విశాఖపట్టణం ఏ. వి. యన్. కాలేజీకి చెందిన హైస్కూల్లో సైన్సు మాస్టరుగా కుదిరాడు. గతి తార్కిక భౌతికవాదం, చారిత్రక భౌతికవాదం చదవడం ప్రారంభించాడు. ఆరోజుల్లో అతడి జీవితంతో అలజడి, ఆందోళన అలుముకున్నాయి. ఇటు

చూస్తే స్వరాజ్య శంఖారావం. అటుచూస్తే స్వాతంత్ర్య ఢంకాధ్వానం ఎటుచూచిన స్వేచ్ఛ కోసం తహతహలు

అప్పుడతనికి గురజాడ అప్పారావు సాక్షాత్కరించాడు. అప్పుడతని సమస్యల పరిష్కారం అవగాహనమయింది. ప్రజలకు అందుబాటులో ప్రజలను ముందుకు తీసుకుపోయే రచనలు సాగించు అని అనుభవం బోధపరిచింది. శ్రీ శ్రీ ముత్యాల సరాలమీద తీవ్రకృషి చేశాడు (చూ. "ఉదయిని"లో వ్యాసం) సమాజంలోని దేశకవితలను జాగ్రత్తగా విన్నాడు. ప్రజల బ్రతుకులలో అదివరకే మెదలుతున్న "ప్రబల చలన" గమనిస్తూ వచ్చాడు. "అనామధేయ మహాకవులకి అభివాదాలు" సమర్పించాడు. "పాటకపు మహాజనుల పాటలలోని ప్రాణవాయువులు "పీల్చుకున్నాడు. "రోజు రోజుకీ రకరకాల ఛందస్సులు అతనికి తమ రహస్యాలను బోధిస్తూ వచ్చాయి వాటివాటి గమనంలో సమాజ జీవిత గమనం స్ఫురింపజెయ్యాలని" అతడు మధనపడ్డాడు

2—6—33 నాడు అతను తన మధనంలో ఒక ఒడ్డుకు చేరుకున్నాడు అతడు అంతకు ముందంతా విన్నవి కన్నవి జాతిజనులు పాడుకొనే మంత్రముగా విన్నవించ దలచుకున్నాడు. మాటలకై వెదుకాడగబోతే అవి పుంఖానుపుంఖంగా శ్మశానాలవంటి నిఘంటువులను దాటి, వ్యాకరణాల సంకెళ్లు విడిచి ఛందస్సుల సర్ప పరీరంభం వదిలి వడివడిగా వెలువడినై. ఆ రాత్రే శ్రీ శ్రీ విశ్వ సృష్టికి అశ్రువొక్కటి ధారవోసి "నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను" అని వెర్రిగొంతుక విచ్చి మ్రోశాడు. జయభేరి వాయించి మహాప్రస్థానానికి బయలుదేరాడు.

కాలం అతనికి కావ్యవస్తువుని పరిపక్వం చేసింది. ఆ సమయానికే శ్రీ శ్రీ తన సంవిధానం అనే ఆయుధాన్ని సానపట్టి సిద్ధంగా ఉన్నాడు. దీని ఫలితమే "మహాప్రస్థాన" కావ్యసంపుటి

"నేను సైతం" గీతాన్ని రాశాక అతనికి సొంత గొంతుక వినబడ్డాది. చేయవలసిన యాత్రలో మజిలీలన్నీ బోధపడ్డాయి. దర్శించవలసిన క్షేత్రాలన్నీ లెక్కకు తేలాయి. దూరంగా వినుదారుల్లో విహరించే అందని అందంగా కవితని ఊహించుకున్నంతసేపూ ఆమె సాక్షాత్కరించలేదని, సమాజ జీవితంలోనే కవిత్వ సౌందర్యం ఉందనీ అతను గుర్తించుకున్నాడు. అందుకే సమాజ జీవితపు (మిగతా 39 వ పేజీలో చూడండి)

సీరియల్ :

# జాత్యహంకారం

మూలం
హొవార్డ్ ఫాస్ట్

★

అనువాదం ·
కె. భాస్కరరావు

ఈ దాడి యింకా తూకంగా చేశారు మొత్తం గుంపు మెల్లమెల్లగా మామీదకు తోసుకొచ్చారు మా మూడు వరసలనీ, ట్రక్ మీదికి అదిమేశారు ముందువరసని బాగా దెబ్బకొట్టారు—మరీ ఒక పొడుగాటి నీగ్రో పనివాడిమీద పడ్డారు అతనప్పటికే చాలా గట్టిగా పోట్లాడి ఉన్నాడు ఒక పెద్ద తోడేలును కమ్మేస్తున్న కుక్కల్లా అతనిమీద వాళ్లు విరుచుకుపడ్డారు. కాని అతను తన పిడికిళ్లతో పొడిచి, వెనక్కి తోలేశాడు, వాళ్లని ఇది నాకు గుర్తుంది, ఇదిగాక యింకా స్తగుర్తుంది. కాని నా చూపంతా ముందుకేఉంది, పదిహేనేళ్ల యీలోపల యిట్లా నేనెన్నడూ పోట్లాడలేదు—నేను పెరిగిన మురికిపేటల్లో ఉన్నప్పటినించీ యింతవరకూ, న్యూయార్క్ రోడ్లలో చిన్నప్పుడుచేసిన దెబ్బలాటలదగ్గరనించీ యింతవరకూ—యిట్లా పోట్లాడలేదు. కాని యిప్పుడో చావు తప్పించుకోటానికీ, కెమేరాలన్నీ ఫొటోలెందుకు తీస్తున్నాయో అందుకూ, పత్రికలవాళ్లు దెబ్బవెంబడి దెబ్బ ఎందుకు పూసగుచ్చినట్లు రాసుకొంటున్నారో అందుకూ, మేం పోట్లాడుతున్నాం. మీకేం, మీరు మీ ఉదయంపత్రికల్లో వెస్ట్‌చెస్టర్ జిల్లాలో కొద్దిమంది ఎఱ్ఱవాళ్లను ఎట్లా చావగొట్టేశారో చదివేవాళ్లు, కాని మేం చావదల్చుకోలేదు. ఆ పెద్దగుంపు అరుచుకొంటూ, జబ్బుచేసినట్లుగా, తోసుకొచ్చినా, మేం వెనక్కినెట్టేశాం. మళ్లీ మా ముందర ఖాళీ ఏర్పడింది.

అప్పటికి చాలా పొద్దుపోయింది. మొట్టమొదటిమాటుగా నా కక్కడున్న మూక బిర్రెంతో బాగా తెలిసింది మొట్టమొదటిసారిగా అనిపించింది నాకు, ఆపూట మేం అంతా అక్కడ చస్తే చావవచ్చునని మా వరసలు ట్రక్‌మీద జేరబడ్డయి మాలో సగం మందికి నెత్తురు కారిపోతున్నది అందరం ఎక్కిళ్లు పెట్టేస్తున్నాం మా గుడ్డలు చిరిగిపోయినయి. తలకాయలు పగిలిపోయినయి. మొహాలు చెక్కులు లేచాయి—ఆ అదిరిపోయేదాడి అప్పుడే ఆగదనిపిస్తోంది.

"ఇంకెంతసేపూ?" అన్నారెవరో

వాళ్లు పిచ్చ ముదిరిపోయి మామీద చించుకొంటున్నారు. ఓర్వలేనితనం ఒక జబ్బుగా మారిపోయి దెబ్బలుతిని పిచ్చ ముదిరిపోయింది. చావంటే ఏమిటో రుచి చూశారు. "ఇక బయటికి పోనియ్యం మిమ్మల్ని. ప్రతినీ

—లంజకొడుకూ యీ పూట యిక్కడ చావాల్సిందే ప్రతి యూదు లంజకొడుకునీ చంపేస్తాం" అని అరిచారు వాళ్లు.

పత్రికా విలేఖరులు, న్యాయశాఖ ప్రతినిధులవలెనే మెదలకుండా చూస్తూ, వ్రాసుకొంటూ ఉండిపోయారు

నేను నా గడియారంచూశాను, ఎందుకంటే "యిక ముగియదు అనే భావన" పోయినట్లే ననిపించింది ఎనిమిదిగంటలు దాటిందప్పుడే మా అమ్మాయిని ముద్దుపెట్టుకొనీ, పాడిన పాటలన్నీవిని నీకు చెబుతానమ్మా పాల్ అనీ గంటన్నరకు ఆటే మించదు "నా పాట పాడతాడా?" అన్నది మా అమ్మాయి— అంటే "నీళ్లమోసే పిల్లవాడా, నీళ్లమోసే పిల్లవాడా" అని. ఒకమాట తను ఆ పాట దానికోసం పాడాడు దాన్ని తన చేతుల్లోకి తీసుకొని వెనక్కూ ముందుకూ ఊపుతూ ఇప్పుడీతన్నో, మమ్మల్నో చంపటానికి కేకలు పెడుతున్నదా గుంపు. మా ముప్పయ్యారు మంది బుర్రల్లోను చావు తప్పదనే తలపున్నదప్పుడు చావంటే యేమిటో తెలుసు అనుకోవటం సరియైనది కాదనిపిస్తున్నదిప్పుడు, కాని అప్పుడందరికీ తెలుసు. ఇంకో దోవ యేదీలేదు మేం నెత్తురులో మునిగున్నాం. ఇంకా కాసేపటిలో పోట్లాడలేకుండా పోతాం. చావు తప్పదని నాకు తెలుసు అక్కడ ఆ వెస్ట్‌చెస్టర్‌లో ఒక మూల చావటమే ఒక గమ్మత్తయినదోవల్లే కనపడ్డది. కాని దాని వరసంతే దానికంతటికీ వెనకాల ఒక మాట వరసఉంది తరవాత నేను తక్కినవాళ్లతో మాట్లాడితే, వాళ్లు అలాగే అనుకొన్నారని తెలిసింది

దిగువ పల్లంలోంచి ముగ్గురు నీగ్రో ఆడపిల్లలు పరుగెత్తుకొచ్చారు. అంతా బాగానే ఉన్నారని చెప్పారు. దిగువకు పంపిన ఆరుగురూ దాడిని తిప్పికొట్టి, ఆదుండగీళ్లను చీకట్లోకి చెదరగొట్టేశారు. అంచేత అంతా బాగానే ఉన్నారన్నారు. కాని రోడ్‌మీద అల్లరంతా చూసేసరకి, వాళ్లకు నిలువుగుడ్లు పడిపోయినయి, ఒళ్లు కొయ్యబారింది దాడి మళ్లీ సాగింది

"ట్రక్‌లో పడుకోండి మీరు ఇక్కడా, అక్కడా అంతా సరిగ్గానే జరిగిపోతున్నది అంతా బాగానే ఉన్నారు. కాని యిప్పుడు వెనక్కి పోవటానికి వీల్లేదు. ట్రక్‌లో పడుకోండి'' అన్నాను వాళ్లతో నేను. మా కెడం పక్కనున్న కొండ గుట్టలమీద నీడలలాగా ఎవరో తారట్లాడుతున్నట్లు కనపడింది.

అప్పుడే మేం పోట్లాటలో పడ్డాం మళ్ళీ మళ్లీ వాళ్లు మాముందు వరసలో ఉన్న ఆ పెద్ద నీగ్రో పనివాడిమీద పడ్డారు రాళ్లతోను కంచెకర్రలతోను, చాకులతోను వచ్చారు వాళ్లని మళ్లీ వెనక్కి తరిమివేశాంమేం వాళ్లంతమంది ఉన్నా గుండె ఎంత తక్కువంటే, మేం వాళ్లను వెనక్కి-వెనక్కి తరిమికొట్టాం చివరికి మాముందు ముప్పయి అడుగులమేర ఎడం ఏర్పడింది. ఆపాట మేం మళ్ళీ రోజుతూ, నెత్తురు కారిపోతుంటే ట్రక్కుకానుకొని నిలబడటానికి వెనక్కొచ్చాం. కాని అప్పటికి ముగ్గురు నిలబడటానికి కూడా ఓపికలేకుండా పోయినారు. వాళ్లను ట్రక్‌లోకెక్కించాం వాళ్లక్కడ మెదలకుండా పడుకొన్నారు. వెంటనే వాళ్లకేమన్నా చేద్దా

మంటే మాదగ్గర మందులూ లేవు. కట్టు గుడ్డా లేదు, ఇదంతా చేసే వ్యవధీ లేదు.

అంతలో మాకెడంపక్క కొండగుట్టల వెనకాల ఒక్కమాటుగా పెద్ద వెలుతు రొచ్చింది ఆ పచ్చని వెలుతురులో కొండలు నల్లగా కచ్చితంగా కనిపించినయి. రెప్ప వాల్చినంతసేపు, పోట్లాట ఆపి, మాట్లాడ కుండా నిలబడ్డాం మాలో ఒకడు ట్రక్‌మీదికి ఎగిరి ఎక్కిచూసి "క్రీస్తు సిలువ తగులబడు తున్నది!" అని అరిచాడు

మాకల్లా మంటవెలుతురే కనబడ్డది. కాని ఆ గుర్తేమిటో మాకు తెలీకపోలేదు ఈ కమ్మని గడ్డమీదనించి ఆ మురా తుడిచిపెట్ట బడింది తగలబడే సిలువ మాగడ్డమీది మురుగుకూ, కుళ్లుకంతటికీ గుర్తు అది మమ్మల్ని దీవించింది, మాపని తెల్లవారింది, యిక మేమా దేశభక్తులముందు మోకరించటం మంచిదన్నట్లుగా

మేం మోకరించలేదు. నిలబడటానికి ఒకరి కొకరకం అండగా చేతులు లంకెవేశాం ఆ గుంపు—మొత్తంగా దాదాపు వెయ్యిమందికి పైగా ఉన్న ఆ గుంపు-మామీద పడివస్తుంటే- మేం పాట మొదలుబెట్టాం

"కదలం మేం—కదిలించలేరు మము!
కదలం మేం—కదిలించలేరు మము!
ఏటి ఒడ్డున చెట్టుమల్లే - కదలబోమోయి
మీరు కదిలించలేరోయి !"

అప్పుడేమిటి కనపడేది. అప్పుడు మేం ముప్పయిరెండు మందిమే ఉన్నాం. ట్రక్కు కానుకొని ఉన్నాం రోడ్‌మీదినుండి పడు తున్న కారులైట్ల వెలుతురులో మేమూ, మాముందు ఎత్తుమీద వేసినదారి మెరిపి పోతున్నది తక్కిందంతా చీకట్లో నల్లగా ఉంది. రోడ్‌పక్కనున్న కంచెకర్రలూడబీకి చేతుల్తో పట్టుకొని తిప్పుతూ బాకులూ బడి తెలూ ఊపుకుంటూ, రోడ్‌మీదికి వెనక్కి తగ్గిన ఆగుంపు మళ్లీ మమ్మల్ని మొత్తంగా చంపెయ్యటానికి వస్తోంది వాషింగ్‌టన్ లోని పెద్దలు చెప్పిందానికల్లా తల ఊపని వాళ్లకు తప్ప, అందరికీ స్వేచ్ఛనిచ్చే దేశంలో, ఆగుంపుకా ప్రత్యేక హక్కు ఉంది! ఇప్పటికీ దెబ్బలాట నిండా గంటన్నరనించీ సాగు తోంది పీక్‌స్కిల్‌లో జరుగుతున్నదంతా దేశంలో మూలమూలకూ టెలిగ్రాముల ద్వారా చెప్పటానికి కావలసినంత యెడమున్నది, న్యూయార్క్ పత్రికలన్నీ తమ దగ్గరున్న మంచిమంచి రాతగాళ్లనూ, ఫోటోగ్రాఫర్లనూ పెద్దెత్తున జరిగే యీ దొమ్మిని చూడటానికి పంపించినయి, కాని ఒక్క పోలీసువాడూ, ఒక్క సైనికుడు కూడా, ఒక్కడంటే ఒక్కడుకూడా లేడు.

అంచేత, వాళ్లు మమ్మల్ని చంపెయ్యటా నికి మళ్లీ లోపలకొచ్చాడు మా పాటవాళ్లను ఆపేసింది. అదేమిటో మీకు తెలియదు మీరక్కడుంటేగాని. అక్కడున్న మాకు తెలిసిపోయింది. అది మాకేమీ గారడీ అని పించలేదు దాని వరస అంతే, ఎందుచేతంటే అప్పటికి మాలో అందరూ పిరికితనం వది లేశారు. ఆ లోయలోంచి ఏలాగో బయట పడే దోవకోసం దేవిరించటం మానేశారు, మేమక్కడ మూడువరసల్లో చేతులు లంకేసు కొని, ఆ చక్కని పాట—పాతదే—పాడుతూ నిలబడ్డాం, అంతే తక్కిన పాటన్నిటికంటే

అదే యీనాడు అమెరికాలోని ప్రజాతంత్ర శక్తుల పాటయిపోయింది

నాకు గుర్తున్నంతవరకు, ఆ పాట పాడుతూండగా చాలాచాలామాట్లు విన్నాను కాని ఆపూటలాగా, అంత చక్కగా పోట్లాడిన వాళ్ల నిండు గొంతుకలతో, ఆ పిచ్చి గుంపుమీదుగా కొండల్లోకి పాకిపోయేలా పాడటం నేనెన్నడూ వినలేదు ఆ లీజియన్ మొనగాళ్ల బుర్రలకది ఒక విడదీయరాని చిక్కు అయిపోయింది నీగ్రోలు, తెల్లవాళ్లూ చేతులుచేతులు కలిపి నిలబడి ఉండటం చూశారు వాళ్లు గుడ్డలు చిరిగిపోయిఉన్నాయి నెత్తురు కాలవలు గట్టింది అయినా తొణకకుండా బెణకకుండా, పాడుతూ నిలబడటం చూశారు ఆ పాట వాళ్లను వెనకడుగు వేయించింది వాళ్లు మాకొక పది, పన్నెండడుగులెడంలోగా ఆగారు, మమ్మల్ని చూస్తూ, మాపాటవింటూ, మేం ఎలాంటి మనుషులమో తెలుసుకోవటానికి—అది వాళ్లకెప్పుడూ కొరుకుడుపడని చిక్కు అంతలో అందులో ఒకడు మొట్టమొదట ఒకరాయి విసిరాడు

వాళ్లు మమ్మల్ని తాకతల్చుకోలేదు, తాకలేకపోయారు. అంచేత రాళ్లు తీసుకొన్నారు వాళ్లు. రాళ్లు విసరటానికి ఎడం ఎక్కువుండేట్లుగా వెనక్కి జరిగారు మొదటక్కడొక రాయీ, యిక్కడొక రాయీ పడ్డది, తరువాత మోపయినయి ట్రక్ రేకుమీద రాళ్లు తగులుతూంటే, ఒక పెద్ద రొద బయలుదేరింది మేం పాడుతూనే ఉన్నాం. నా పక్కనున్న నీగ్రో పొట్టలో ఓ నిమ్మపండంత రాయివచ్చి తగిలింది—అందరూ తనమీదపడ్డా చాలాబాగా పోట్లాడాడని చెపితినే! అతనే వంగబడి దొర్లిపోయాడతను అతన్ని ట్రక్కులోకెక్కించాం మేం. పదిహేడేళ్ల నీగ్రో కుర్రవాడికొకడికి దాదాపు నేలబంతంత రాయి సూటిగా ముక్కుమీద తగిలింది. అతని మొహం ఒక నెత్తురుముద్దయిపోయింది, పళ్లు విరిగిపోయినయి ముక్కు చితికిపోయింది నా ఎడంపక్కనున్న తెల్లవాడికి నెమరుకణత నొకరాయి తగిలింది చడీచప్పుడు లేకుండా పడిపోయాడతను చూడకపోయినా, కండమీద ధపుక్‌మని చప్పుడవగానే, ఎముకలు విరిగినమోత వినగానే, ఎవరో ఒకరికి రాయి తగిలిందనీ, ఆ గుంపుతో పోట్లాడవలసిన వాళ్లల్లో కాళ్లమీద నిలబడగలవాడొకడు తగ్గిపోయాడనీ తెలిసిపోతుంది అలా ఒకరితరువాత ఒకరు తొందరతొందరగా పడిపోతున్నారు రాళ్లవాన కురుస్తోంది వాటిలో ఎన్నోరాళ్లు గురితప్పి మా వెనకాలున్న ట్రక్‌కు తగలటం ఒక గారడీ అనిపించింది. ముందు మాలో దెబ్బలు తగిలినవాళ్లను లెక్కపెట్టాను నేను తరవాత లెక్కమానేసి ట్రక్ దగ్గరకు వెనక్కుతగ్గి ఓడపనివాళ్లలో ఒకడితో మాట్లాడాను.

“అయిదు నిమిషాలిలా సాగితే మనపనిసున్నా” అన్నాడతను ఒక రాయతని పొత్తికడుపులో తగిలింది అతను వంగబడిపోయాడు నొప్పితో మొహం ముడుచుకుపోయింది

నాకొకటి తట్టింది. యుద్ధపోకడ గుర్తుంది. అది అతనితో తొందరగా చెప్పేశాను. దిగువపల్లంలో ఉన్న ఆడవాళ్లూ, పిల్లలూను.

అక్కడ దారిమీద మొనగాళ్ళలాగా పీనుగులగుట్టగా పడిపోతే వాళ్ళకు చేసే మేలేమీ ఉండదు ఈ కట్టబోసిన దారి దగ్గర వీలయినంత సేపుండటం తగినపనే, కాని యిక ఆ దారిని కాపాడుకోలేం అనేది కనపడుతునే ఉన్నది అంచేత పడిపోకుండా, కాళ్ళమీద నిలవగలిగినవాళ్ళం అందరం దిగువకుపోయి తీరాలి అలాపోతే ఆ గుంపుని కొంచెంసేపెవంగా ఉంచగలుగుతామేమో! వాళ్ళను కొద్దినిమిషాలయినా కాపాడటం మంచిదే ఎందుకంటే మా కింకా ప్రభుత్వ సైనికులు వస్తారన్న నమ్మకంఉంది అయినా మా వరసలుగనక చెదిరితే, వాళ్ళంతా మామీద పడతారు, మాకు వెనక్కుపోయే వీలుండదు అప్పుడు నేను ఒకటి చెప్పాను డ్రైవర్ ట్రక్‌ను మెల్లమెల్లగా పల్లంలోకి నడుపుకొని పోతూంటే, ఆ ట్రక్‌కంటే ముందు మేం మెల్లగా పరుగెత్తుతూంటే, ట్రక్ మాకు ఒక కదులుతున్న డాలులాగా, యుద్ధంలో వెనక్కునడిపే టాంకుల్లో పనిచేస్తుందన్నాను.

"సరే అలాగేచేసి చూద్దాం. ఇక్కడిక నిలబడలేం" అని ఒప్పుకొన్నాడు. నేనా ఎత్తుగడంతా డ్రైవర్‌కు విప్పిచెపుతూండగా ఆ ఓడ పనివాడు వరసల్లో అందరికీ ఊదేశాడు. ఒక్కసారిగా మోటారు అరిచింది, "సరే—పోదాం!" అన్నట్లు.

కాళ్ళమీద నిలవగలిగినవాళ్ళం యింకా యిరవయి లేక యిరవయిరెండుమందిమి ఉన్నాం. ట్రక్ ముందుకు కదలంగానే మేం పక్కకు తప్పుకొని, కట్టెక్కి, అక్కడినించి దారిలోకి దూకాం. కాని తీరా లైట్లు వెలిగించటం మరిచిపోయాడు డ్రైవర్—ఆ చీకట్లో అప్పుడలాంటి పొరపాటుజరగడం పెద్ద నేరమేమీకాదు అతను దారివదిలేసి ట్రక్‌ను ఎడంగా తోలుకుపోయాడు ఆ చీకట్లో అది ఆ బీట్లోకి దొర్లుకుంటూ ఒకపక్కకు వెళ్ళిపోయింది ఆ పూట మాకుపట్టిన యిక్కట్లను పూర్తిచేయటానికి ఆ పిచ్చపనొక్కటే తక్కువగాఉంది. అప్పటిదాకా ఆ ట్రక్ మా దగ్గరుంది రెప్ప వాల్చినంతసేపటిలో, మేం దారిలో ఏ చాటూలేకుండా నిలబడిఉన్నాం, మొరుగుతూ ఆ గుంపు మామీదికి వచ్చేస్తోంది.

మేం గబగబా దిగువకు' పల్లంవైపుకు పరుగుతీశాం పరుగెత్తుతూ, నేను దోవతప్పిపోయిన ఆ ట్రక్‌వంక చూస్తూనే ఉన్నాను. అది ఆ బీట్లో గోతుల్లో పడుతూలేస్తూ, దిబ్బలెక్కుతూ దిగుతూ ఒక పెద్ద టాంకులాగా ముందుకు పడిపోతున్నది నేను బతికున్నన్నాళ్లూ అది మరిచిపోలేను, ఆ డ్రైవర్ అది పడిపోకుండా ఎలా కాపాడాడో, స్ప్రింగులు విరక్కుండా ఎలా తప్పించగలిగాడో నాకు తెలియలేదుకాని తరవాత అతను ఆ ట్రక్‌లోఉన్న దెబ్బలుతిన్నవాళ్ళనూ, యింకా దోవలో పడిఉన్న యిద్దరు ఫాసిస్టుల్నికూడా ఎక్కించుకొని, దగ్గరలోఉన్న హాస్పిటల్‌కు తీసుకువెళ్ళగలిగాడు.

ఇక మేం పరుగెత్తాం. దిగువకుపోయే దారిమలుపు తిరగ్గానే, మొట్టమొదట ఆ పూట నేను తోలుకొచ్చిన పాతకారూ, ఆడవాళ్లూ, చిన్నపిల్లలూ మూగిన బల్లకూర్పూ, ఆ రెండు వేల వొట్టికుర్చీలూ—వాటిలోకి ఎవరూ రానేలేదు, రానేరారు కూడా—పాటల పుస్తకాలూ,

కరపత్రాలతో నిండిన బల్లా, అన్నీ చూశాను. పెద్దపెద్ద లైట్లవెలుతురు ఒక వరదలాగా పడుతూంటే, పట్టపగలల్లే ఉందదంతా

ఒక రెప్పపాటుసేపూపిరి పీల్చుకోటాని కక్కడ ఆగి, వెచ్చదనంకోసం ఒకరినొకరానుకొని, ఆ గుంపు మొగదలనున్నవాళ్లు బీట్లోకి వస్తూండటం చూస్తూ నిలబడ్డాం. తక్కినవాళ్ళేమనుకొన్నారో నాకయితే తెలీదు కాని అందరం ఒకలాగే అనుకోవటానికి వీలుంది నామటుకు నాకు మా పని అయిపోయిందనిపించింది—ఆ పూట అది ఎలానూ తప్పదనుకోండి ఇక నేనంతగా బెంగపడటం మానేశాను రేడియోలూ, పత్రికలూ వాళ్ల చెవుల్లోకెక్కించిన మురికిగాధను జరిపిచూపాలని, మమ్మల్ని చంపేసెయ్యటానికి అంత పట్టుదలతో ఒక జబ్బులాగా పట్టుకొని మమ్మల్నిక్కడికి తరుముకొచ్చిన ఆ మానవత్వం లేని దండుగమాలిన గుంపంటే ఓర్వలేనితనమూ, ఏవగింపూతప్ప నా కింకేమీ తెలీటంలేదు వాళ్లకు పెళ్లాంబిడ్డలు లేరూ? ఇళ్లూ, వాకిళ్లు లేవూ? తీరూతెన్నూ లేదూ? మంచీచెడ్డా లేవూ? ఇలాంటి పాడుపని కొడిగట్టటానికి, వాళ్ల వొంట్లో వేడి చచ్చిపోయిందా? నేనింతకంటే యింకేమనుకొన్నాను? మా కోపిక ఉన్నంతవరకూ వాళ్లను మా ఆడవాళ్లూ. పిల్లలక్షేమంగా ఉంచాలనుకొన్నాను అక్కడున్న తక్కినవాళ్లుగూడా అలాగే అనుకొని ఉండాలి, తప్పకుండా—ఎందుకంటే మేమేం చెయ్యబోతున్నామో మాకు తెలుసు, ఒకరితో ఒకరం కూడబలుక్కోకుండానే ఆ పని చేసేశాం.

మేం వాళ్లగుంపులోకి జొరబడ్డాం కలిసి కట్టుగా ఒక గొడ్డలిలాగా ఆ గుంపులోకి చొచ్చుకుపోయి, దాదాపు పిచ్చెక్కినట్లు దెబ్బలాడుతూ, ఆ గుంపు నడిమయందాకా దూసుకెళ్లిపోయాం. అదే మొదలు మేం దాడి చెయ్యటానికీ, అదే మా తుది దాడిగూడా. అప్పటివరకూ మేం దెబ్బకాచుకొన్నాం. నిలబడి వాళ్ల దెబ్బలు తిన్నాం. కాని అప్పుడో, వాళ్లకుమల్లేనే మేం ఓర్వలేనితనంతో మండిపోయాం. ఓర్వలేనితనం మమ్మల్ని దయ్యంలాగా పూనింది మా యిరవయ్యొక్కమందికీ వాళ్లు వెయ్యిమందిఉన్నా. అప్పుడు లెక్కనిపించలేదు. ఎందుకంటే వాళ్ల చేతుల్లో తుపాకులులేవు, వెనక పోలీసులఅండా లేదు, అటువంటప్పుడు అలాంటి పందులకు ఎంతగుండె ఉందో తేల్చుకోవటమే యిక చెయ్యాలిసింది రెండుమూడు నిమిషాలకల్లా గుంపంతా చెల్లాచెదరయి పారిపోయారు ఎదురిదాడి వాళ్లకు నచ్చలేదు జనం ఎక్కువమందే ఉన్నారుగాని మరీ ఎక్కువగాలేరు. చెదిరి పారిపోయారు—అక్కడున్నవాళ్లం అందరం చూశాం అలా ఎక్కడయినా నిలబడి చెపుతాం కూడా.

నామటుకు నేనంత బాగా చూడలేకపోయాను. బూతులు తిడుతూ ఒకడొక కంచెకర్రను విసిరాడు నామీదికి మా ముందువరసలో, పొట్టలో రాయితగిలి వంగబడిపోయేవరకూ నిలబడ్డ ఆ నీగ్రోయే దాన్ని చేత్తోపట్టుకొని విరగదీసి పారేశాడు. ఆపాట నేను అతనిదగ్గరకు వెళ్లాను. ఇద్దరం కిందపడిపోయాం. తక్కినవాళ్లు మామీదికెక్కారు.

వాళ్లు చావకొట్టడానికి అందుబాటులో ఉన్నాం కాని నేను ఎలాగో బయటికి పాకివచ్చాను; అప్పుడే ఒక గొంతు

"ఫాస్టును చంపేస్తున్నారు, ఇక దేవుడి దయ" అని అరుస్తూండటం వినిపించింది నాకు.

వాళ్లు నన్ను చంపటంలేదు. నా కళ్లద్దాలు పోయినాయి చొక్కా పేలికలయిపోయింది. ఒంటినిండా నెత్తురు కారుతున్నది. కాని అప్పటికే వాళ్లు పారిపోతున్నారు. కొద్దిపాటి దయినా, గుండెలదిరిపోయే మా పోట్లాటలో కూడా దాడిచెయ్యటం ఎంత పసగాఉంటుందో చూశాం.

మాలో కొంతమంది బుర్రలవాళ్లు,

"వెనక్కు తగ్గండి, వెనక్కు తగ్గండి, బల్లకూర్పుదగ్గరకు పదండి!" అని అరిచారు.

మేం బల్లకూర్పుదగ్గరకు పరుగెత్తాం. మళ్లీ చేతులు పెనవేశాం—అప్పటికి బాగా అలిసిపోయాం, బాగా దెబ్బతిన్నాం, దెబ్బ తగలని వాడొక్కడుకూడా లేడు—కొంచెం తూలుతూ, నెత్తురుకారుతూన్న ఆడవాళ్లూ అర్ధవలయంలో గట్టిగా నిలబడ్డాం. ఆడవాళ్లూ, ఆడపిల్లలూ మేం పోట్లాడుతున్నది మనుషుల మూసలోంచి తీసిన మనుషుల్తోనే అనుకొని "చుక్కలజండా" పాట పాడసాగారు. కాని తగలబడుతున్న సిలువను కాలిచే వాళ్ళకీపాటంటే గురిలేదు. ఆ పిల్లలు పాడుతుంటే, వాళ్లు గుండెతెచ్చుకొని మళ్లీ మామీదికొచ్చారు. మళ్లీ వెనక్కి కొట్టేశాం. వాళ్లని.

అంతలో లైట్లారిపోయినయి. ఎవడో మరదగ్గరినించివచ్చే తీగ తెంచేశాడు. ఒక్కమాటుగా లైట్లారిపోవటంతో, చీకటి కోనే రయిపోయింది మేం పోట్లాడుతూండంగా లైట్లారిపోయినయి. మేం తరిమేసేసరికి వాళ్లకి పిచ్చెక్కినట్లుంది. ఆపాట వాళ్లు కుర్చీల మీద విరుచుకుపడ్డారు మాకు కనపడలేదు కాని, వాళ్లా మడతకుర్చీల నడుమనించి పిచ్చ కేకలెయ్యటం, ఆ కుర్చీలను విసిరిపారెయ్యటం, విరగగొట్టడం మాకు వినపడ్డది. తలకాయలేని పని అది. అంతేకాదు, అదొక జబ్బుకూడా. ఆపూట వాళ్లనడకంతా ఎల్లా ఉండో అట్లాగే అదురుపుట్టించే పని, జాలి గొలిపేపని, అంతేగాదు జబ్బుచేసినవాళ్ల పని.

తరవాత బల్లకూర్పుచుట్టూ తావున్న మా అర్ధవలయానికి ముప్పయిగజా లెడంగా ఒక మంట రాజేశాడందులో ఒకడు, ఆ మంటలోకి ఒక కుర్చీపడింది, తరవాత యింకోటి, యింకోటి, తరవాత ఒక మోపెడుకుర్చీలు పడ్డయి—అవి మావికూడా కావు, పైగా ఒక పీక్స్కిల్ బేరగాడివే, ఆ బీడుకూడా అతనిదే. అంతలో వాళ్లకు మా బల్లమీది పుస్తకాలూ, కరపత్రాలూ కనపడ్డయి. ఆ పూట జరిగిందానికంతటికీ కొలికిపూసలాగా, అప్పుడు, ఫాసిజానికి ప్రపంచం అంతటా గుర్తుగా మారిపోయిన నూరెంబర్గ్ పుస్తకాలమంట మళ్లీ జరిపారు ఫాసిజంతీరే అదేమో, మనుషులందరికీ దానివల్ల ఒకేలాంటి జబ్బుపుడుతుందేమో, అంతటా ఒకే గుర్తులు బయలుదేరతయ్యేమో, ఎందుకనంటే, చేతులుకలిపి నిలబడిఉన్న మాకు నూరెంబర్గులో జరిగినట్లు

గూర్తున్నదంతా మా కళ్లముందే జరిగింది. మంట బాగా పైకిలేచింది. "అమెరికా బతుకు తెరువు" రక్షకులు పుస్తకాలకట్టలు పట్టుకొని మంటచుట్టూ చిందులుతొక్కుతూ, అందులో పారేశారు. మేం సగంచీకట్లో ఉన్నాంకాని, వాళ్లు మంటవెల్తురులో మా కు కనపడు తున్నారు ఒక చక్కని గిరిలో మను షుల తెలివితేటలనన్నిటినీ మంటగలుపుతూ. వేస్తున్నవాళ్లు ఆ చిందు ఎన్నాళ్లనించో అల వాటు చేసుకొన్న తరవాతనే చూపిస్తున్నారని అనిపించింది

నేను నా గడియారం చూశాను పావు తక్కువ పది అయింది. అప్పటికే చడీ చప్పుడూలేదు. ఆడవాళ్ల ఏడుపులూ, పిల్లలు దడుచుకునిపెట్టే కేకలూ తప్పితే పిల్లలు నాలుగు, అయిదు, ఆరేళ్ల యీడువాళ్లు పాల్ రోబ్సన్ కమ్మని పాటలను ఆ పిల్లలుకూడా వినాలని పెందలకాడే తీసుకొచ్చారు వాళ్ల పెద్దవాళ్లు.

అంతలో చీకట్లోనించి ఒక కేక వినపడ్డది,

"హలో, హలో, ఎక్కడ?" ఆ గుంపు లోంచి మూడోసారి బయటికెళ్లొచ్చిన మా ఏ-కే-అతను.

"ఏం జరిగింది?" అని అడిగాం మేం.

"నాకు తెలీదు వాళ్లలోంచి దూరిపోవటా నికి వీలుకోసం నేను కాచుకొనుండగా, వాళ్లొక్కమాటుగా వెనక్కిమళ్లారు ఒకరి చెవిలో ఒకరూదుకొన్నారు ఆపాట అందరూ బయటికెళ్లిపోయారు. బీడంతా వొట్టి పోయుంది."

"ట్రక్ ఎక్కడ? నీకేమయినా కన పడిందా?"

"ఆ. అది బీట్లోంచి మీ దెబ్బలాట జరిగిం చోటికి మళ్లీ జేరి, అక్కడ బాగా దెబ్బతిని పడున్న యిద్దరు ఫాసిస్టులుంటే వాళ్లనుగూడా ట్రక్‌లో మనవాళ్లదగ్గరకుజేర్చి, డ్రైవర్ రోడ్ మీదున్న అడ్డాలలోంచి బయటికిపోవటానికి తంటాలు పడుతున్నాడు. ఆ పని చెయ్యొద్దని నే చెప్పా కాని మన కుర్రాళ్లు కొందరు చచ్చి పోతారేమోనని దడిశాడతను. అంచేత వాళ్ల చేతనే రోడ్‌మీదున్న ఒక అడ్డం తీసేయించు కొని బయటికిపోవాలని చూస్తున్నాడు. వాళ్ల వాళ్లుగూడా యిద్దరిందులో ఉండటంవల్ల పోనిస్తారనుకొంటున్నా డతను" అన్నాడు ఎ. కే.—

(అతన్ని వాళ్లు పోనీలేదనీ, అందుమీదట అతను తన ట్రక్‌ను తక్కువగేర్‌లో రాళ్లగుట్ట మీదుగా తోలి దోవచేసుకున్నాడనీ, అచ్చగా వాళ్లలోనించి దోవచేసుకొని రోడ్‌మీదికెళ్లి అక్కడినించి హాస్పిటల్‌కి తోలుకుపోయాడనీ తరవాత తెలిసింది నాకు. ఆ ట్రక్‌నిగానీ, ఆ డ్రైవర్‌నుగానీ, ఆ పూట మళ్లీ చూడలేదు మేం ఒకవారం తరవాత అతను చెప్పాడు, నాకు)

"ఏమిటా వెలుగులు?"

"నాకు తెలీదు."

"నీవు ఆల్బనీని, గవర్నర్‌నీ, సైనికుల్నీ, పోలీసుల్నీ, పత్రికల్నీ పిల్చావా?"

"ఏడున్నరనించీ పిలుస్తూనే ఉన్నాను. అందర్నీ మూడు నాలుగుసార్లు పిల్చాను. వాళ్లకు తెలుసు." (ఇంకా వుంది)

# లెనిన్-సాహిత్యం

మూలం.
సోవియట్ లిటరేచర్

★

అనుసరణ
రమణారెడ్డి

రాజకీయ ఆర్థిక సిద్ధాంతాల యెడలనేగాక సాహిత్యం గురించి కూడ లెనిన్ వెల్లడి చేసిన నూతన సత్యం, ఆయనకు ఘనతను యిచ్చింది వేర్వేరు గ్రంథ కర్తలను గురించి లెనిన్ రాసిన వ్యాసాలలోనూ. అప్పుడప్పుడూ, సౌలభ్యం కొరకై, పూర్వ ప్రస్తుత రచయితల సుభాషితాలను మననం చేసినప్పుడూ, లెనిన్‌లోని అసాధారణ శక్తి మాత్రమే కాక, ఆయన శేముషి కూడ బయట పడేది. కళా విషయాలలో పండితుల మనుకునే వాళ్లు లెనిన్ అభిప్రాయాలు తెలుసుకోక పోతే, వారి జ్ఞానం సమగ్రం కాదు— ఏలనంటే, ప్రస్తుత కళా సమస్యలమీద సమగ్రమయిన దృక్పథమొకటి లెనిన్ ప్రసాదించి పోయాడు కాబట్టి

19వ శతాబ్దాంతంలోనూ 20వ శతాబ్ది లోనూ, తన ప్రముఖ రచనలతోటీ ప్రచార రచనలతోటీ వేలాది ప్రజల మనసులను కలత పెట్ట గలిగినవాడు లియోటాల్‌స్టాయి "ఊరకే చదివి" అవతల గిరవాటు వేయ నర్హమయిన రచనలుకాక, టాల్‌స్టాయివి, సమకాలిక సమాజం యెడల తమ సంబంధాలను తిరిగి పరిశీలించమని పాఠకులను బలవంత పెట్టాయి

సమాజాన్ని, మానవ సంబంధాలను గురించి టాల్‌స్టాయి చేసిన విమర్శకు గట్టి సాంఘిక ఆధారం వుండింది. కనుకనే, దోపిడి పద్ధతులకు యెదురు నిలిచినవారు, ఆ విమర్శను ఆమోదించి స్వహస్తగతం చేసుకున్నారు. అదే సమయంలో, సాంఘిక—రాజకీయ పోరాటాన్ని విడిచి, వ్యక్తి నైతిక ప్రపూర్ణత కొరకై సన్యాస ప్రశాంతతను అలవరచుకొమని చెప్పినందుచేత, స్వీయసాంఘిక తత్వాన్ని ప్రతిపాదించాడు టాల్‌స్టాయి చెడుగును నిరోధించక ప్రేమతో యెదురుకోవాలన్నాడు. ఊహలోనే సాధ్యమయిన యీ వాదంకూడ. మధ్యతరగతి మేధావులను రైతాంగంలోని సత్యాన్వేషులను భ్రమింపచేసింది వీరు మత—నైతిక సమాజాలను నెలకొల్పసాగారు "సత్యాగ్రహ" వాదాన్ని ప్రయోగించి. సేనలలో చేరము పన్నులు చెల్లించము అని యెదురు తిరిగారు కాని, జారిస్టు అధికారులకు యీ "తిరుగుబాటు" వల్ల యేర్పడిన మహా ప్రమాదమేమీ లేదు. నిజాయితీ కలిగిన స్వాప్నికులు మాత్రమే కాక, పోనుపోను మధ్యతరగతి రాజకీయ వేత్తలు వర్తకులు కూడ యీ టాల్‌స్టాయి సమాజాలలో చొచ్చుకునిపోయారు నిజమయిన నిక్కార్తి పోరాటాల ఫలితాలు తమకు

వ్యతిరేకంగా ఉంటాయని ముందుగానే మెల కువ పడి వీరు సామాన్య ప్రజలను పెడ త్రోవల పెట్ట చూశారు.

టాల్స్టాయి ఆదర్శాల కొరకై ఆత్మ త్యాగం కాని నిజాయితి గాని లేని యీ గోముఖ వ్యాఘ్రాలు, స్వప్రయోజనాల కొరకే, టాల్స్టాయి ఆదర్శాలను బలపరిచారు. కాని, ఆయనగారి భూస్వామిక ఆటవిక వ్యవస్థా వ్యతిరేక ప్రబోధాన్ని మరుగు పరచి, ఎంత సేపూ, ప్రశాంత సన్యాస జీవితం గురించి సాంఘిక—రాజకీయ పోరాట సన్యాసం గురించి ఆయన జేసిన వాదనలకే మరింత రంగు పూశారు, ప్లెఖనావ్ యీ ద్రోహాన్ని వ్యతిరేకించాడు, టాల్స్టాయి తత్వంలో అంత ర్గతమై వుండిన పరస్పర వైరుధ్యాలను యెత్తిచూపుతూ, సాంఘిక దురవస్థను చిత్రిం చిన టాల్స్టాయికి జేజేలిస్తూ, టాల్స్టాయిని ఖచ్చితంగా ఖండించాడు ఈ వైరుధ్యాలను వాటి మూల కారణాన్ని విశదీకరించాడు రష్యన్ జమీందారీ వర్గానికి ప్రతినిధి అయిన టాల్స్టాయి స్వీయ ప్రయోజనాలను బలపరచు కున్నాడని రాశాడు. 19 శతాబ్దం చివరలో భూస్వామిక విధానం రద్దయింది 20వ శతాబ్దం మొదట. విజయవంతంగా పురోగ మించిన పెట్టుబడిదారి విధానం ముందు శేష భూస్వామిక బలానికి నిస్సత్తువ కలిగింది తన ఆయుర్దాయాన్ని మీరి బ్రదికింది కనుక భూస్వామ్య ప్రతినిధి అయిన టాల్స్టాయి కూడ, వాస్తవ సిద్ధాంత ప్రతిపాదనకు మారు ఊహాసాధ్య సిద్ధాంత ప్రతిపాదనను నిర్మిస్తూ. అందునా భూస్వామ్య విధానం యెడల తన అభిమానాన్ని చూపాడు. ఈ విధంగా ప్లెఖ నావ్ వాదించాడు కాని, యిందు లో వున్న లోపాలను లెనిన్ చూపాడు.

1908లో టాల్స్టాయిని గురించి లెనిన్ రాసిన వ్యాసం పేరు "లియోటాల్స్టాయి రష్యన్ విప్లవ దర్పణం" ప్లెఖనావ్ వాదానికీ లెనిన్ వాదానికీ శీర్షికలోనే తేడా కనిపిస్తుంది. లెనిన్ కూడా, టాల్స్టాయి సమాజాలలో ఆపు తోలు కప్పుకుని దూరిన చిరతలను బయట పెట్టాడు. "ఒకవైపు, ముసుగులనన్నిటిని చీలుస్తూ భ్రమలను చెండాడుతూ పరమవాస్తవ చిత్రణ—మరొకవైపు, "సత్యాగ్రహ"మనే మూర్ఖబోధన" అన్నాడు లెనిన్ "మానవుల విముక్తికొరకు మరొక నిష్క్రమణ ద్వారాన్ని కనిపెట్టిన ప్రవక్త వేషంలో టాల్స్టాయిని చూస్తే నవ్వు బుద్దేస్తుంది. అతని వాదాని కంతటికీ యీ వేషమే దుర్బలమయిన లంకె; ఈ లంకెను మాత్రమే పట్టుకుని యిదే సత్యమని ప్రచారంచేసే దేశీయ దేశాంతర టాల్స్టాయి సమాజికులను చూస్తే తుస్కా-యించ మనసవుతుంది. రష్యాలో బూర్జువా విప్లవం (1905) మొదలయినప్పుడు, లక్షాధిక కర్షక హృదయంగత భావాలను వారి స్థితి గతులను చిత్రించినప్పుడే టాల్స్టాయి ఘనత కనిపిస్తుంది." టాల్స్టాయి వాదనలోని వైరు ధ్యాలు, భూసంస్కరణానంతరం బూర్జువా విప్లవాత్పూర్వం వివిధ వర్గాల మనోభావాల గజిబిజి నుండే వచ్చాయి సంఘంలోని సందిగ్ధం టాల్స్టాయిలోని అసందర్భాలకు అనౌచిత్యాలకు హేతువయింది.

★జీవితంలోని నిజమయిన వైరుధ్యాలకు, అవి చైతన్యం మీద ప్రసరించగా కలిగిన ప్రతిబింబాలకు తేడావుంది మానవ మనస్సు కొన్ని వస్తువుల గుర్తు లెరిగే తీరు స్పష్టంగా సరళంగా వుండదు ఇది అద్దం చేసే నిశ్చేతన కార్యం కాదు గజిబిజిగా వుంటుంది ఈ వక్రగతిలో ఒక్కొక్కప్పుడు ఊహ, జీవితపరిధినుండి యెగిరిపోయి విశృంఖలం కావడం కద్దు

★ప్రకృతికి మోస్తరు, సాంఘిక యదార్థం మోస్తరు, మానవ చైతన్యం కూడ, వైరుధ్యాలూ వాటి పరిష్కారం వల్ల, కదిలి పెరుగుతుంది వెలుపలి ప్రపంచాన్ని (ప్రకృతిని) అదుపులో పెట్టే శాసనాలకూ, మానవ చైతన్యాన్ని అదుపులోపెట్టే నియమాలకూ ఐక్యత వుండబట్టి, వెలుపలి ప్రపంచం మనస్సుకు ప్రవేశ సాధ్యమవుతుంది. జీవిత సత్యాలను మానవ మనస్సు కనుగొనలేదు, అనే అపనమ్మకాన్ని లెనిన్ వ్యతిరేకించాడు అసమగ్రమయిన అసంబద్ధమయిన పాక్షికమయిన సత్యభాగాలనుండి, క్రమంగా మానవ మనస్సు సమగ్రసంబద్ధపూర్ణ సత్యాన్ని సమీపించగలదు, అని లెనిన్ నమ్మాడు సాంఘిక పురోగతిలో ప్రతియొక దశలోనూ, సత్యాన్ని కాస్త అసత్యంతో కల్తీచేసిన ఒక విశిష్ట భావ రీతి వుంటుంది. ఈ కల్తీలు వివిధంగా వుంటాయి. ప్రతి దశలోనూ, సమగ్ర సత్యోన్ముఖమయిన మానవ మనోగమన శక్తిలో తారతమ్యాలుంటాయి. యధార్థ జీవితంలో వుండే వైరుధ్యాలనుంచి, యీ సత్యబద్ధ, భావాలు ప్రవహిస్తాయి. మానవ మనోనైజం యెటువంటి దంటే, గుర్తించ వీలయిన జీవిత భాగాన్ని యదార్థానికి బద్ధం కానట్లు వూహించుకోగలదు సాంఘిక వర్గ కారణాల వల్ల సంక్రమించిన ఈ లోటువల్ల, వాస్తవ విరుద్ధాలయిన తత్త్వాలు సిద్ధాంతాలు పుట్టవచ్చు; పుట్టి వాస్తవాన్ని గ్రహించకుండా అడ్డు తగలవచ్చు

టాల్స్టాయి కృతులలోని సత్యాసత్య వైరుధ్యాల స్వభావం యిటువంటిది ఒకవైపు వాస్తవ ప్రపూర్ణ సంఘ చిత్రణకూ, సంఘం యొక్క బహుముఖ పరిశీలనకూ, మరోవైపు ఆసియాలో పూర్వం నుండీ బహుళ ప్రచారంలో వుంటూవున్న సన్యాస ప్రశాంత వాదపు అసాధ్యమయిన వూహలకూ పొత్తుకుదరదు, టాల్స్టాయియొక్క వూహా సాధ్య తత్వబోధ, వాస్తవం నుండే అవతరించిందని లెనిన్ అభిప్రాయం టాల్స్టాయి కళకూ, ఆయనగారి భావాలకూ పరస్పర వైరుధ్యమున్నప్పటికీ, అవి రెండున్నూ ఏక మూలంనుండి పెరిగిన కొమ్మలవంటివి

"తన కృతులలో టాల్స్టాయి—కళాకారుడుగానే కాక తాత్వికుడు భావకుడు ప్రచారకుడుగా గూడ—ప్రధమ రష్యన్ విప్లవాన్ని దాని బలాలను అతులంగా అమోఘంగా చారిత్రక ప్రముఖంగా చిత్రించకలిగాడు" అతని రచనలలోని సాంఘిక విమర్శ రష్యా రైతాంగ మనోదర్పణం కనక, 1905 విప్లవంలో రైతాంగం ప్రధాన భాగస్వామి కనుక, టాల్స్టాయిని లెనిన్ "విప్లవ దర్పణం" అని అభినుతించాడు "మన విప్లవ గతిలో రైతాంగం వేసిన ప్రతి ముందడుగులోనూ, అధికారంలో వున్న చర్చిని భూఖామందులను

వారి నభిమానించే ప్రభుత్వాన్నీ తుడిచిపెట్టి భూమిని పంచి, వర్గ పోలీసు రాజ్యంమారు, స్వేచ్ఛా సమానతలు కలిగిన ఛోటా రైతాంగాన్ని అధికార పీఠంపై నిలుపాలనే అభిప్రాయం, ఎర్రదారంలాగ కనిపిస్తుంది, టాల్స్టాయి రచనలలోని అసలు నిగ్గు రైతాంగ మనోభావాలకు సన్నిహితంగా వుంది" "భూమందునూ వుద్యోగినీ ద్వేషించమని రైతాంగానికి వారి పూర్వజీవితం నేర్పింది కాని సమస్యల కన్నిటికి సమాధాన మెక్కడ లభిస్తుందో నేర్పలేదు. 1905 విప్లవంలో రైతాంగపుక్రిందిభాయా కార్మికులతో కలిసి పోరాడింది. కొందరు ఆయుధాలు చేదాల్చి జారుగులాములనూ భూస్వామిక్రాభిమానులనూ మట్టు పెట్టారు కాని రైతాంగంలో అధిక సంఖ్యాకులు విలపించడం ప్రార్థించడం తర్కించడం కలలుగనడం మహజరులు పంపడం చేశారు—టాల్స్టాయి బోధలకు అనుగుణంగానే" ఇదే "సాత్త్విక నిరోధ" బోధకు అర్థం!

టాల్స్టాయి భూస్వామి కాబట్టి భూస్వామ్యాన్ని బలపరిచాడని ప్లెఖనావ్ అంటే, అతను భూస్వామి కనుక భూస్థితిపరులు క్షీణదశలో వుండినారు కనుక టాల్స్టాయి దృక్పథమే క్రొత్తరూపు తీసుకున్నదని లెనిన్ అన్నాడు, కళాకారుడు జన్మించిన వర్గాన్ని ఆధారం చేసుకొని లెనిన్ తీర్పు చెప్పలేదు. కళాకారుని ప్రయత్న ఫలితాలకు, అతని కృతులకు అధిక ప్రాముఖ్యత నిచ్చాడు. వస్తువును (Content) సమీక్ష చేసి, దాని ధోరణులను జీవితముతో సరిపోల్చి, కృతుల గుణాగుణాలు నిర్ణయించాడు.

సంఘ జీవితంతో సంస్కృతీ గతితో మానవ పురోగమనంతో సంబంధంలేని కళాకారుడే "శుద్ధ" కళా సమస్యలతో (Pure Aut) ప్రొద్దుపుచ్చగలడు జీవితం యెడల ఆలోచనలు మాని స్వీయసంకుచిత విషయలోలుడయిన కవిగాని తాత్త్వికుడు గాని వుండడం చాల అరుదు. గతంలో లేచిన కళా శిఖరాలను గుర్తించి, మానవ చరిత్రను స్వేచ్ఛా చరిత్రగా తెలిసికొని, ఆ ఆదరువు మీద సాధారణ సిద్ధాంత మొకదానిని మార్క్సిజం—లెనినిజం ప్రతిపాదించింది సాంఘిక విషయాలను విశేషాలను త్రాసులో పెట్టినట్లు గుణాగుణాలను వెల కట్టగల శక్తి దీనికి ఉంది. "స్వేచ్ఛా సంగ్రామానికి మానవ చరిత్రలో మరొక పైమెట్టు అయిన సమాజవాద సిద్ధికి యివి యెంతవరకు తోడ్పడగలవు?" ఒక కళాసృష్టి ఎంతవరకు జీవితాన్ని యదార్థంగా చిత్రించగలిగింది?— అన్న విషయాన్ని బట్టి, దాని మెప్పు దెప్పలుచేశాడు లెనిన్. ఆయన కొలతబద్ధ,దాని వాస్తవికత,సత్యసామీప్యమూ టాల్స్టాయి "మేధస్సు" నుండి అతని "నిరాధార ప్రీత్యప్రీతులను" టాల్స్టాయిలో "గతానికి చెందిన వాటినుండి" "భవిష్యత్తుకు చెందిన వాటిని" లెనిన్ విడదీశాడు. ఇది అత్యవసర మెందుకంటే, స్టాలిన్ చెప్పినట్లు

"వివిధరీతుల సాంఘిక భావాలూ సిద్ధాంతాలూ వున్నాయి. తమ ఆయుర్దాన్నీ ప్రయోజనాన్ని మించి బ్రతికే కొన్ని భావాలు, అదే విధంగా నిష్ప్రయోజకాలయిన కొన్ని సాంఘిక శిథిలశక్తులకు వుపకరిస్తాయి. సాంఘిక పురోగతికి అడ్డుతగలడంలోనే

వుంది వాటి ప్రత్యేకత సాంఘికాభ్యుదయ శక్తులకు తోడుపడే అభ్యుదయ భావాల ప్రత్యేకత సాంఘికాభ్యుదయపరిణతికి సాయం కావడంలోనే వుంది."

ఇలా విడమర్చడం రచయిత కెలా వుపకరిస్తుంది? సాంఘిక యధార్థాన్ని విషాదస్థితిని దుష్టశక్తులనూ వర్ణించాలి కర్షకోద్యమంలోని దౌర్బల్యాలను వర్ణించాడంటే, అది రచయిత దౌర్బల్యమనరాదు టాల్స్టాయి దౌర్బల్యమెందులో. వుందంటే, కర్షక ప్రజాస్వామ్యపు వాస్తవార్థాన్ని గమనించక, దానిలోని వైరుధ్యాలను చూడలేక, అభ్యుదయాభ్యుదయ భావాలను విడమర్చలేక, అన్నిటికి నిర్విచక్షణగా, లేని ఐక్యరూపాన్ని యివ్వడంలోనే, విచక్షణ ప్రథమావసరం. ప్రాముఖ్య ప్రపూర్ణమయిన సాంఘిక జీవిత భాగాలలో యేదో ఒకదానిని వర్ణించడం చాలు. ఉదాహరణకు, "అనాకెరినినా" నవలలో లెవిన్ అనేపాత్రలో భూస్వామిని దినకూలీతో సమాధానపరచగల ఆత్మబలాన్ని సృష్టించాడు టాల్స్టాయి, కాని కొన్ని పునర్నిర్మాణ ప్రణాళికలు రైతులకు చూపి అంగీకరించమనగానే, యితనిలో స్వార్థచింత వుంటుందేమో నని రైతులు భూస్వామి నిజాయితీని శంకిస్తారు ఈ అవిశ్వాసాన్ని రచయిత గమనించలేదు. తన ముద్దు సిద్ధాంతాలకు బలం చేకూర్చే ప్రయత్నంలో, రచయిత సత్యంతో చెర్లాటమాడకూడదు. ఆఖరుకు నిజం ఏదో విధాన జయిస్తుంది.

సాంఘిక వాస్తవికతనుండి సంక్రమించిన కళయొక్క గుణాగుణాలు యదార్థ చిత్రణలోనే వున్నాయి. పాఠకులను మోహింపచేసి నమ్మించగల అంతశ్శక్తికూడ సాంఘికవాస్తవికతనుండే సంక్రమిస్తుందంటాడు లెనిన్. బయటవుండి తమాషాచూసే ప్రేక్షకుడు మాత్రమే కాక, కళాకారుడు, నిజాయితీ కలవాడు, సంఘజీవిత మధ్యానికి చొరబడి, అందరితోబాటు కష్టాలు నష్టాలు కోపాలు తాపాలు అనుభవిస్తూ, సమాజ పురోగతిని దృష్టిలో వుంచుకొని, అందుకై వాస్తవం చిత్రించవలసి వుంటుంది. అప్పుడే కళాకారునికి ఒక విధమయిన ఆవేశం కలిగి, అది నేరుగా పాఠకులకు సంక్రమిస్తుంది. జనం యేమనుకుంటావుంది యేమి చేస్తూ వుంది ఎందువల్ల ఎందుకొరకు — యీ ప్రశ్నలు రచయిత జనం నడుమే పరిష్కరించుకోగలడు, "జనం" అనగానే, వైవిధ్యం రూపుమాసిన, వ్యక్తి వైచిత్రులను మరుగుపరిచే, సమూహమని పొరపడవద్దు. మార్క్సిస్టు దృక్పథం తద్భిన్నమయినది. చేపల రాసిలో చేపవంటివాడు కాదు వ్యక్తి అతనికి ప్రత్యేక లక్షణాలుంటాయి అంతమాత్రాన సమాజానికీ వ్యక్తికీ వైరుధ్యం కల్పించడం తెలివితక్కువ. లక్షణాలు బేధించినా, వ్యక్తిత్వానికి సమాజ గుణం వుంటుంది, చారిత్రక సాంస్కృతిక సాంప్రదాయా లొకవైపునుండీ, సాంఘిక ప్రయోజనాలు ప్రముఖమయిన సమకాలిక సంస్కృతి మరొకవైపునుండీ యీ సమాజ గుణాన్ని నిర్ణయిస్తాయి.

సజీవవ్యక్తియొక్క ఆలోచనలనూ వుద్రేకాలనూ నిర్ణయించేవి యేవి? వేటిని ఆధారం చేసుకుని నిర్ణయించాలంటే, వారిచేష్టలను.

వాస్తవికవాది అయిన రచయిత, వ్యక్తియొక్క సాంఘిక కార్యకలాపాలను గమనిస్తాడు. అప్పుడే వ్యక్తిని గురించి సమగ్రమయిన అభిప్రాయం యేర్పడుతుంది అతని వివిధ కార్యాలకు సంబంధించిన వివిధ భావోద్రేకాలు తెలుస్తాయి. వ్యక్తి గుణాలకు సాంఘిక ప్రవర్తన వుందికాబట్టి, వ్యక్తులను వర్ణించే రచయిత. వ్యక్తుల సంబంధాలను చిత్రిస్తాడు. వ్యక్తుల సంబంధాలే సంఘం. కాబట్టి సంఘాన్ని చిత్రిస్తాడు. టాల్స్టాయి కనక తన పాత్రలను భూస్వాముల కూటమి నుండే యేరుకొని వుంటే, పాఠకుల అభిమానాన్ని చూరగొని వుండేవాడుకాదు. అతని నాయకపాత్రల జీవితాలు ప్రవర్తనలు అభిప్రాయాలు, పతిత ప్రజాదుస్థితినుండి పుట్టిన ప్రశ్నకు ప్రతిబింబాలు—కాబట్టే ఆయనకంత విశ్వమాన్యత.

"వాస్తవికత"ను ఒక సాహిత్యధోరణిగా మాత్రమే యెంచలేదు లెనిన్ ఒక చట్రంలో యిమిడ్చి సిద్ధాంతకరించే సంకుచిత దృక్పథం కాదది. కళ కంతటికీ శిరోమణి వంటి ఆదర్శం "వాస్తవికత". ఈ విశాల నిర్వచన పరిధి లోపల, కొంతకు కొంత జీవితాన్ని సవిమర్శకంగా చిత్రించిన స్విఫ్ట్, రేబిలియా, బాల్జాక్, గోగోల్ వసారు వాస్తవిక జీవితానికి నిర్జీవ ప్రతిబింబాలు దూష్యాలు వాటి అర్థం కనుగొన సాహసించి నప్పుడే కళాప్రయోజనం సిద్ధిస్తుంది. వస్తువును ప్రధానంగా యెంచినప్పటికి, లెనిన్ శైలినికూడా గౌరవించా లన్నాడు. చట్రాల్లో యిముడ్చ మనలేదు కాని, వాస్తవిక వస్తు చిత్రణకు అవసరమయిన రీతిలో, శైలిని మలచుకోవాలి అన్నాడు. విస్పష్టత, సారళ్యం సౌందర్యం—దీని లక్షణాలు.

సోషలిస్టు రచయితలు, కళాకారులందరూ తమ కృషిని పార్టీ కృషిలోపల అంతర్భాగంగా యెంచుకోవా లన్నాడు కమ్యూనిస్టు పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు శాస్త్రబద్ధాలు కనుక, వాటినిపూర్తిగా తెలిసికొని రచయితకు విశ్వదృష్టి (World-outlook) యేర్పడి, మానవ చర్యలకూ మానవ సంబంధాలకు అసలు అర్థం సులభగ్రాహ్యమవుతుంది.

వివాదాలు తెలిసి ప్రయోజనం లేదు. మార్క్సిజం క్రియకు మార్గదర్శి మాత్రమే కాని సిద్ధాంత జడపదార్థం (Dogma) కాదు ద్వారాల నన్నింటినీ మార్క్సిజమనే బీగంతో తెరువ దలచుకొన్నవాడు మూర్ఖుడు బహుముఖమయిన వాస్తవాన్ని గ్రహించేందుకు అది చేయూత నిస్తుంది అర్థం చేసుకుని అనుసరించేవాణ్ణి పెడత్రోవ పట్టించదు. మానవ సంబంధాల సమూహం (అనగా, సమాజం) యే ముఖంగా పయనిస్తున్నదో యెరుక కలగడమే పెన్నిధిగా యెందరో కళాకారులు యెంచుకున్నారు.

# అత్తగారింటికి

"అద్రి"

(రాజమ్మ దొడ్లో వంటజేస్తూ ఉంటుంది. ముందు వసారాలోకి సుబ్బయ్య వస్తాడు.)

సుబ్బయ్య: యిదుగో నిన్నే!

రాజమ్మ: ఆఁ!

సుబ్బ: (బయట కోళ్లు అరుస్తుండడం వల్ల రాజమ్మ మాట వినబడక) నిన్నే పిల్చేది. అయ్యో!

రాజ: ఆఁ వస్తన్నా

సుబ్బ: ఇస్స్! అబ్బ! యింట్లో వుండావా లేవా? యిదుగో, ఓయ్!

రాజ: (బయటకొచ్చి) అయ్యో నీ నడ మంత్రంగాల! వకేపున వలుకుతానేవుంటే వందపిలుపులా యింతలోకే?

సుబ్బ: యేంజేస్తున్నా వింట్లోగూర్చుని? అరిచీ, అరిచీ నోరంతా కాయగాసిపోతంటే.

రాజ. బాగానేఉంది యేంటా తొందర?

సుబ్బ: అన్నమయిందా? తినీ, అయ్యకి బట్టకపోవాల.

రాజ: అన్నం వుడికింది. కూరగూడా అయినట్లే.

సుబ్బ! యేం కూరేంటీ, యిల్లంతా గమగమలాడిపోతందే! (అంటూ పంచంమీద కూర్చుంటాడు.)

రాజ: యేటని గోశారంట, యిందాక అంకాలు తెచ్చిచ్చి పొయ్యాడు.

సుబ్బ: మజా మాడిపోయిందన్నమాటే యియ్యాళ (అని గోడకు తలానించి మంచాని కడ్డంగా పండుకుంటాడు)

రాజ: సరేగాని యిదుగో! పొద్దుట్నించి కాకి వొకటే అరుపు, చుట్టాలొస్తారియ్యేళ మనింటికి.

సుబ్బ: కాకరిస్తే చుట్టాలొస్తారని సిద్ధాంతవాఁ? రోజూ అరవటంలా కాకులొచ్చి!

రాజ: నీది మరీ రెట్టమతం లేస్తూ! యెవరొస్తారో చెప్పనా?

సుబ్బ: యెవరో వస్తార్లే, చుట్టాలకేం తక్కువ మనకి?

రాజ: మన్నయ్యో మా బాబో రావాల

సుబ్బ, అబ్బ! వాళ్లదప్ప యింకెవురూ రారుగామాల! యింకేం కూరాగీరా మంచి జోరుగానే ఉందిగా

రాజ: యింకెవురురా గూర్చున్నారనుకున్నా విప్పుడు మరి?

సుబ్బ వొస్తే వొచ్చారుగాని, అన్నం సంగతి జూడు ముందు. ముసలోడు ఆకలికి నకనకలాడిపోతుంటాడు, యెందెక్కింది బాగా.

రాజ మరి నువుగూడా రావూ!

సుబ్బ' యెక్కడికీ?

రాజ యేం తెలియనట్టు మాట్టాడతా వయ్యా అంతా! పండక్కి మావాళ్ళొచ్చి నిన్నూ, నన్నూ తీసుకుపోరూ?

సుబ్బ ఐహ్యా అదావరస! సరే, నాసంగ తెందుగ్గాని, ముందు నువుబొయ్యేదెట్టనో చూసుకో!

రాజ. యేం, నేనెట్టయినా బోతా! (అంటూండంగానే నర్సయ్యొస్తా డక్కడికి)

నర్సయ్య. యియ్యేళ మాంచి సరసంగా వుందే యెవారం!

సుబ్బ రా చిన్నయ్యా, కూర్చో!—యేం లేదు! యియ్యేళ వాళ్లన్నయ్యో, ఆళ్ల బాబో వొచ్చి తన్ను పండక్కి తీసుకు పోతారంట! నన్నుగూడా రమ్మంటుంది. నాదాక్కా ఎందుకు ముందు తనుమొయ్యేదెట్టనో చూచుకోమం టున్నా అది! (అంటూ లేచి. మంచంమీద సరిగ్గా కూర్చుంటాడు నర్సయ్యగూడా అతని పక్కనే కూర్చుంటాడు)

నర్స. పోయిరాండి. యేంయిద్దరూబోతేనే బాగుంటది

రాజ. అదే మావయ్యా నేంజెప్పేది.

సుబ్బ మొదటికి మొసలం లేదుగాని కొడుకుపేరు గోయిందం బెట్టమన్నాట్ట యెన కటి కొకడు, వాళ్లు రానూలేదు; రమ్మని అడగనూ లేదు. అప్పుడే యీవెఁ పని మా దూకుడుమీదుంది పోదావని. చూడవే చిన్నయ్యా!

రాజ: యియ్యేళో రేపో రాకపోతే చూడు నా చెవు గోయించుకుంటా మరి! మొన్నాళ్లో స్తంకే మమ్మ కబురు గూడా జేస్తే!

నర్స: వొస్తారేమోలేరా! అంతకీ వాళ్లొచ్చి రమ్మన్నప్పుడు యిద్దరూ పోయిరాండి! నాల్రోజుల బాగ్యాని కేముందక్కడ?

సుబ్బ. యిద్దరం బోతే యెట్టా కూల బడుద్ది? యింటికాడ గొడ్డూ గోదని కట్టేసు కోవాల్నాయె; చేనికాడ హమేషం వకమనిషి తియ్యకుండా వుండాల్సొచ్చె; మళ్లీ ముసలో డికి వుడకేసిపెట్టే దిక్కు! యెట్టేడుస్తుంది మరి?

రాజ, చెవిటి మావఁయ్య కాస్త చూస్తుం టాళ్ళే. యిద్దరం బోవాల్సిందే!

సుబ్బ: చా యేమ్మాటది? చిన్నా పెద్దా లేకుండా? పళ్లూపయి దెలియకుండా యేడు స్తున్నావ్ మరీ!

నర్స అంటే అన్నది లేరా, సిన్న సన్నాసి—సరేనమ్మాయి పోదురుగానిలే కాస్త నిప్పిట దీసుకురా చుట్టగాల్చుకోవాల

రాజ (లోపలకు పోతుంది)

నర్స. అన్నం దిన లేదురా యింకా?

సుబ్బ లేదే యింకా కూర గాలేదంట.

రాజ. (గంపెలో నిప్పు బెట్టుకొచ్చి, నర్సయ్య కిస్తుంది)

నర్స (చుట్టగాల్చుకుంటూ) తొందరగ్గా సీయరా పొద్దు నెత్తిమీద కొస్తంటే. ముస లోడన్నా తిన్నాడా?

సుబ్బ' అహాఁ నేందిని చేనికి బట్టక పోవాల—యేం ఇకనైనా ఉడికిందా లేదా కూర?

రాజ ముదుర్దిగామాల్ను. యింకా ఉడకలా సరిగ్గా.

నర్స మాంసం అప్పుడే చొండుతున్నావా యేవఁమ్మాయి! మనిషివంటే నువ్వేనే

రాజ మీరు దెచ్చుకోలా మావఁయ్యా?

నర్స. యెందుకుదేలా? మా మొదనష్టపుది మూపిటి కొండుద్దంట.

రాజ అయితే యిప్పుడు మా యింట్లో తిను మావఁయ్యా! కావచ్చిందిగా.

నర్స యెందుకు, నేనన్నం దినేవొచ్చా సుబ్బయ్యా! నువ్వక్కడ కనబడ్నేలేదు యెప్పుడు వొచ్చావేంటీ?

సుబ్బ అంకాలు తెచ్చిచ్చి పొయ్యాడంట.

నర్స. మరి పొద్దుట్నుంచీ యెక్కడికి బొయ్యావు?— ఆఁ అన్నట్టు మర్చిపొయ్యా. అంకాలు గాడంటే గ్యాపకం వొచ్చింది. మొన్నీ నడవఁ రామదాసు అంకాలుగాణ్ని కొట్టబొయ్యాడంట, సమయానికి నువ్వొచ్చి... యేంటది? నే సరిగ్గా యినలా.

రాజ. (తన పనిమీద లోపలి కెళుతుంది)

సుబ్బ: రామదాసుని పట్టటానికి పగ్గాలున్నయ్యా చిన్నయ్యా! మా మిడిసి పడుతున్నాడిప్పుడు. అబ్బో యేం జెప్పాలాయన సంగతి!

నర్స: నాకు తెలియదూ మొదట్నుంచీ వాడు దొంగలకి నీరుమోసే రకవఁనీ. యీ మధ్యన కాస్తె గాందీటోపీ, అదీ పెట్టుకు తిరుగుతున్నాళ్లే.

నర్స రామదాసు బోటేళ్లింకా నలుగురు టోపీలు బెట్టుకొని తిరుగుతుంటే, వూరు బాగుపడమంటే యెందుకు బాగుపడదు! అమ్మో వాణ్నిప్పు డసలు పలకరించే యీలుందంటే!

నర్స అవున్రా, ముండాకొడుకు రౌడీసుగా తిరిగినన్నాళ్లు తిరిగి వూరందరిచేతా వూయించుకొని, మళ్లీ యిదో యేషం దాల్చాడు—అసలేవఁయిందేంటీ?

సుబ్బ యేవఁయిందంటే ఆ యేళ చెట్టు కింద అంకాలుగాడిమీద మా అరుస్తున్నాడు రామదాసు కిందటిరోజు రాత్రి పాపం వాడి పెళ్లానికి ప్రాణంమీదకొచ్చి కాపలాకి పోలేక పొయ్యాడంట. దానికి రామదాసు పోలీసుల్తో జెప్పి తన్నిస్తానని వాడిమీద కారాలు మీరాలు నూరతన్నాడు—

నర్స' యీ కాపలాలమూలాన జనానికి తిన్న కూడు వొంటబట్టటం లేదురా ఆఖరికి ముసలోళ్లమని, మెయ్యనీ, నన్నూ గూడా వొదిలిపెట్టకుండావుంటే!

సుబ్బ మొత్తంమీద కూలిజనం మా తిప్పలుబడతన్నారే! పాపం పగులంతా వొళ్లరిగేటట్టు చాకిరీ, రాత్రంతా నిద్దర్లేకుండా యీ కాపలా. యెంకట్రత్తం మంచం బట్టాడు గూడా.

నర్స. దీనిమూలాన వూళ్లోజనం జచ్చే రోజొచ్చిందిరా.

సుబ్బ యిదేదో ఆటే చూ_స్తంటే, ఆగానికే వొచ్చిందనుకో,

నర్స సరే మాటల్సందున మర్చి పొయ్యాం యేవ(యిం)దప్పుడిక?

సుబ్బ యేంటి? అదా! ఆ(!—అంత లోకే యేదో పనిమీదనేం బొయ్యా అటు అంకాలుగాడు నిలువుగుడ్లు బడి, బిక్క మొకం యేశాడు పాపం రామదాసు దాట్రింపులికి. అప్పుడు నేనన్నానుగదా "యెందుకయ్యా రామదాసూ! వాడ్నాట్టా బట్టుక తిడతావ్" అని. "నువ్వెవురువోయ్? నీకేం సంబంద వో(య్?" అంటా రామదాసు నా మీద యెగర్టం మొదలుపెట్టాడు, నాకప్పుడిక అరిక్కాలు మంట నె_త్తికెక్కింది చెప్పొద్దూ! దానిమీద, మాటమీదమాట, చేతుల్చేతులు కలిసేదాకా వొచ్చింది నలుగురూ పోగె యెటోడ్నటు సర్దారు లేకపోతే, ఆయేళ రామదాసుని చిన్నప్పుడు తాగిన దొండాకు పసర కక్కిచ్చేవాడ్ననుకొ. చూసుకో నిన్నేం జేస్తానో అన్నాడు. యేంటి నువు జేసేది పిడకలని వొచ్చేశా

నర్స. దుష్టుడికి దూరంగా ఉండమన్నారు. వాడితో జాగ_ర్తగా వుండటమే మంచిదిరా!

సుబ్బ: లేకపోతే ప్రాణం తీసేస్తాడం టావా? దేనికైనా న్యాయం, అన్యాయం వుండొద్దు చిన్నయ్యా?

నర్స అయ్యుంటే యీ మిడిమేళాలన్నీ యెందుకొచ్చిపడతయి ? అసలు వాడిప్పుడు క్వాస్త పెద్దపెద్దోళ్ళతో బుజాలుబుజాలు రాసుకుంటూ తిరుగుతున్నాడు వాడు వూ( అంటే పోలీసులొచ్చి పడతన్నారు

సుబ్బ యేం పోలీసులో యేం కతో, వాళ్ల ఆసరా చూచుకునే యీళ్లక్కాకొవ్వెచ్చినై.

నర్స అవును! ఏదైనా పనుంటే వూళ్లో కెప్పుడొచ్చేవాళ్లో, మళ్లీ యెప్పుడు బొయ్యేవాళ్లో ఇప్పు డెక్కడ జూచినా వాళ్లేనయ్యే

సుబ్బ కాదంటే మరీ! అసలు మనకి బుద్దుండాల్లే.

నర్స పాపం చచ్చేలోకా నున్నాడో బద్రయ్యగారు, కాంగిరేసంటే, ఆయన్నే చెప్పుకోవాలి యెంత నెమ్మదీ, యెంత శాంతం, యేంకతా! ఆయనగినక మీటింగు జెబుతుంటే, ఆకల్దప్పులు తీరేయనుకో బద్రయ్యగారుండప్పుడు యీ గోల్లన్నీ వుండైరా? తాగుబోతులూ, రౌడీసులూ, యిప్పుడంతా కాంగిరేసేనయ్యే

రాజ (వచ్చి) అన్నంబెట్టే లే యిక.

సుబ్బ. అస లిటువంటోళ్లని అందులో జేర్చుకున్నందుకు చెప్పుకోవాల్నే! చివరకి బద్రయ్యగారినిగూడా కమ్మొనన్టని బతకనీయ లేదుగా యీళ్లంతాగలిసి!—అసలు గాందీగా రేమన్నారు?

నర్స. ఆయన జెప్పినట్టు చేసినట్టయితే, అనుకోవాల్సిన పనేముందిక? మరీ పేలాలేగి నట్టుందిరా.

రాజ: అయ్యొ లెమ్మంటే!

సుబ్బ వస్తానుండు—యీళ్ల మూలాన వూళ్లో జనం నిదర బోతందా! రాజ్జెం జేసేది యీ పోలీసులా, లేక పైనెవురైనా వున్నారా అనిసిస్తుంది అసలాడుండప్పుడే బాగుందిలే. సొతంత్రం. సొతంత్రమని జనమంతా యేలం యెర్రిగా యిరగబడ్డారుగాని.

నర్స అట్టనే కనబడతంది బాగ పార జూస్తే నిజం మాట్లాట్టమే పాపం అయిందిప్పుడు. పెంకుటింటోరి కోడలు పాపం యింకా లేవటం లేదంటగా సరిగ్గా! గోపిగాడింకా మణికట్టుకు తడిగుడ్డ జుట్టుకునే తిరుగుతున్నాడు.

రాజ యీగలు ముసురుతున్నయి లేవొచ్చిక.

సుబ్బ మాట్టాడతంటే యేంటదీ?— యింకా మనూళ్లో యీ కాస్తేననుకో గుండెలు బగల్టం లేదే, యీ పనులు యింటంటే వూళ్లల్లో ఈ దెబ్బలు దిన్నోళ్లంతా కమ్మూనిట్లయితే, యీ రామదాసులూ యీ పోలీసులు యింకా యిక్కడిట్లా కూర్చుండొచ్చారంటావా చిన్నయ్యా?

నర్స మరె' నేం గ్యాపకం యెరిగినాక ఇంత గోరకలి యెప్పుడూ చూళ్ళేదబ్బా' బ్రెమ్మంగా రన్నట్టు యిదేదో ముంపుకే వొచ్చింది.

సుబ్బ వొకరోజంటే దాందుంప తెగలే అనుకోవచ్చు. నిత్యం జచ్చేవాడి కెవురేడుస్తార్లే యిక!

నర్స: యేవోఁగాని. రామదాసంటే కాస్తె కనిపెట్టి తిరుగు, దేనికైనా మంచిది— యికలే అన్నం దిను బోదాం. పొద్దు నెత్తిమీద కొస్తంది—అమ్మాయి! కాసిని మంచీళ దెచ్చియ్యవే!

(సుబ్బయ్యలేచి పీటమీద కూర్చుంటాడు. రాజమ్మ నర్సయ్యకు మంచీళిచ్చి, భర్త కెదురుగా నిల్చుంటుంది )

సుబ్బ (తింటూ) మీ కోడలు కూరంతా పాడు జేసిందే! మామ్మ మాంసం కూరొండితే యెట్టా ఉండేదని! !

రాజ: మేం వొండితే యేం బాగుంటుందిలే, యింకెవళ్లతోనైనా వొండించుకో పొయ్యావ్?

సుబ్బ యేడ్నావులెస్తూ! యెదవ తెలివి తేటలూ!

నర్స తొందరగ్గానియ్యరా! మళ్లీ మెయ్యక్కడ యిదవుతూ ఉంటాడు.

రాజ మావయ్యా! బైట కాళ్లచప్పిడైతుంది యెవురో చూడు

సుబ్బ యీళ్ళన్నయ్యో, బాటో సరిగ్గ చూడు చిన్నయ్యా!

రాజ: చాల్లే ఆగడం! మాటకు ముందు యెక్కిరింపులు! మీవాళ్ళే యెవురో వొస్తన్నార్లే కులుకుదువు గాని. (అప్పుడు పోలీసు యినస్పెక్టరు, యిరవైపాతిక మంది పోలీసు జవాన్లూ, రామదాసూ, కాంగ్రెసు వాలంటీర్లని పించుకుంటున్న నలుగురు రౌడీలూ హటాహటిగా వచ్చి, సుబ్బయ్య యింటిని చుట్టవేస్తారు)

యినస్పెక్టరు: (రామదాసుతో వసారాలోకొచ్చి) యెవఁరా యింట్లో మునలోడా?

నర్స· (లేచి, వణకిపోతూ) మేవేఁ నయ్యగారూ!

యిన: సుబ్బయ్య యింట్లో వున్నాడా, లేడా?

నర్స· అన్నం దింటన్నాడు బాబూ!

సుబ్బ· (యెంగిలిచేత్తొనే బయటికొచ్చి) నేనేనండి సుబ్బయ్యను. మా యింటికేం పని మీదొచ్చారు

యిన: (అట్లావచ్చి. మాట్లాడుతున్న సుబ్బయ్యను కొట్టి) అరే! యీణ్ణి పట్టు కోండ్రా పోనియికుండా!—రామదాసుగారూ! యిల్లు సోదా చెయ్యాలి పదండి

(సుబ్బయ్య వీపుమీదా, రొమ్ముమీదా చర్మం పగిలిపోయి నెత్తురు కారుతూ ఉంటుంది)

నర్స. (యినస్పెక్టరు కాళ్లమీద పడి) అన్నెం పున్నెం యెరగనోళ్లం దొరా రచ్చిం చాలి.

యిన. పోరా ముసలి . . (అంటూ తంతాడు నర్సయ్య దిమ్మదిరిగి కిందపడ తాడు. యినస్పెక్టరు, రామదాసు, వారివెంట యిద్దరు కాంగ్రెసు వాలంటీర్లు, అయిదు'రు గురు పోలీసు జవాన్లూ, యింట్లోకి వస్తారు. వీరంతా ఒక్కుమ్మడిగా లోపలికి రావడం చూచి, రాజమ్మ దొడ్లోకిపోయి, దుఃఖిస్తూ ఉంటుంది. యిల్లంతా మహాబీభత్సం చేస్తుం టారు. యినస్పెక్టరు, రామదాసూ దొడ్లో కొస్తారు.)

యిన: యెవరండీ రామదాసుగారూ! యీ పిల్ల?

రామ: సుబ్బయ్య పెళ్లాం, కొత్తకోడలు లెండి.

యిన: అట్లాగా రైటో.

రాజ. (గిరుక్కున వెనక్కు తిరిగి) నోరు ముయ్యండి! పుండాకోరుముండాకొడుకు ల్లారా! మీకేం సిగ్గు లేదూ! (యినస్పెక్టరూ, రామదాసూ సినీమాల్లో విలన్లు నవ్వినట్లు వికటంగా నవ్వుతారు. రాజమ్మ వాళ్లకింకా దూరంగాపోయి నిలబడుతుంది. యినస్పెక్టరు దొడ్డంతా పరిశీలనగా చూస్తుంటాడు.)

యిన: (నెమ్మదిగా) యింట్లో యేమీ దొరకలేదట్టుందే!

రామ· అప్పుడే యెట్లా కొంచెం ఆగండి, ఏదయినా వుంటే మనకది చూడంగానే కనపడేటట్లు పెడతారా? అమ్మయ్యో చస్తే నమ్మొచ్చునా? వీడిప్పుడు నాయకుడైనాడం టోయ్!

ఒకటో పో (చిన్నంగా) కాపుసారా యేవయినా వుందేమో సూడండ్రా!

రెండో పో. అదే సూస్తున్నా! ఖ్రాబోజు లైంది యేసుకోక!

మూడో పో· కమ్యూనిట్ల యిళ్లలో యెప్పుడూ అట్టాంటిది తగల్లా యింతవరకు

ఒకటో పో మనం యెదికేయన్ని కమ్యూనిట్ల యిళ్లేలెద్దూ! ఆ బాడీల్లో బోడీల్లో యేవఁయినా దొరుకుద్దేవోఁ సూడు సప్పిడి గాకుండా!

నాలుగో పో: యీ చట్లో మాంసం కూరుందాసి! (అని నాలుగు ముక్కలు గబ గబా తింటాడు)

అయిదో పో అదేంట్రో నీ దుంపతెగ' కమ్యూనిట్లు అన్నం కూరల్లో యిషం గలుపు తార్రో! సచ్చేవు పున్నేనికి! ముందు నిన్ను మొయ్యలేక చావాలి'

ఒక కాంగ్రెసు వాలంటీరు (ఈ సందట్లో అదివరకే తన దుస్తుల్లో జాగ్రత్త పరచు కొన్న ఓ కాయితం యెవరికీ కనబడకుండా బయటకు తీసి, యినస్పెక్టరు దగ్గరకు పరు గెత్తుకుంటూ వచ్చి) యిదుగోండి! వాళ్ల కర పత్రం దొరికింది యింట్లో!

రామ చూశారా సార్! మీరేదో అంటుం టిరే యిందాకట్నుంచీ!

యిన సరి పాండిక బయటికి (అంటూ బయటకొస్తాడు అతనివెంట అందరూ వస్తారు)

నర్స పొలంబుట్రా దున్నుకొని బతికే వాళ్లం అయ్యాగారూ! యేలినోరు కనికరిం చాలి!

రామ. నీకెందు కూరుకోవయ్యా అట్లా

యిన (కరపత్రంతో సుబ్బయ్య దగ్గరి కొచ్చి) యేంట్రా యిది?

సుబ్బ. నాకు తెలియదు

యిన తెలియదూ? పైనేముందో చదువు'

సుబ్బ అంతవరకు చదివే చదువుగూడా నాకు రాదు,

యిన యేం జీత్తులున్నాయిరా నీ దగ్గర, దొంగ . . . .... (అని బాది) రాత్రుళ్లు వూరు బయట కాపలా కాయ నీయకుండా, ప్రచారం చేస్తున్నావంటగా!యిన్ని రోజుల్నుంచి చూస్తున్నా నిన్ను కనుక్కో లేక పొయ్యామే! తీసుకుపొండిరా యీణ్ని హ —రామదాసుగారూ! యిక వూళ్లో ప్రజల కొచ్చిన ఫరవాలేదు

రామ ప్రజలకోసమే కదండీ! యీ బాధ్య తంతా నెత్తిమీదేసుకుంది ప్రజాసేవ చేయా లనేగా యీ తిప్పలన్నీ, మన మంత్రులే మన్నారు చెప్పండి.

(అంతలో జవాన్లు సుబ్బయ్య చేతులకి జోళ్లు తగిలిస్తారు రాజమ్మ భర్త పోతున్న దిక్కు చూస్తూ శోకాలు బెట్టి యేడుస్తుంటుంది నర్సయ్య ఆమెను ఓదార్చుతూ ఉంటాడు, చుట్టుపక్కల వాళ్లంతా సుబ్బయ్య యింట్లో పోగవుతారు. ఆకలికోర్వలేక అన్నానికి యింటికొస్తున్న సుబ్బయ్య తండ్రి కోటయ్య, పండక్కు అల్లుణ్నీ, కూతుర్నూ తీసుకెళ్లి నాలుగురోజు లుంచుకుందామన్న రాజమ్మ తండ్రి పేరయ్యా అదే సమయంలో అక్కడి కొస్తారు )

★

# అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవం

## ఆంధ్ర ప్రజా నాట్యమండలి వైజ్ఞానిక ప్రదర్శనలు

**అంతర్జాతీయ** ఫిలిమ్ ప్రదర్శనోత్సవం మద్రాసులో ఫిబ్రవరి 8 వ తేదీనుండి ప్రారంభ మయింది. చైనా రష్యా, జెకోస్లొవేకియా హంగరీ, ఇంగ్లండ్ అమెరికా, ఫ్రాన్సు, ఇటలీ, జపాను, ఈజిప్టు మొదలైన దేశాలు తమ సుప్రసిద్ధ చిత్రాలను ప్రదర్శించారు తమ దేశాలకూ, భారతదేశానికీ మధ్య సాంస్కృతిక సంబంధాల నేర్పరచుకొని స్నేహ భావాన్ని వృద్ధిచేసుకోవడమే ఈ ఉత్సవ లక్ష్యం

ఈ విషయంలో చైనా, రష్యా, ప్రజా స్వామిక తూర్పు యూరప్‌దేశాలు చూపెట్టిన శ్రద్ధ శ్లాఘనీయం అధికార పూర్వకమైన సన్మానాలూ సభలూ విందులతోనే సంతృప్తి పడక, ప్రజాసంఘాల సభలకూ ప్రదర్శనలకూ విచ్చేసి. ఎంతో శ్రద్ధా భక్తుల చూపెట్టారు

ఆంధ్రప్రజా నాట్యమండలి — మద్రాసు శాఖవారి వైజ్ఞానిక ప్రదర్శనలను చూసి ప్రశంసించారు కార్యనిర్వాహకుల పౌర

శాంతి—(మూకాభి నయం)



పరిపూర్ణ, నరసింహారావు, పెరుమాళ్లు, సాలార్, నాగభూషణం.



శాంతి, బుర్రకథలలోని కొన్ని ఘట్టాలను, సోవియటు కేమెరామెన్ ఫిలిం తీస్తున్న దృశ్యం.
వీరిలో స్టాలిన్ బహుమతిపొందిన సుప్రసిద్ధ కేమెమెరాన్ వున్నారు

పాటువల్లనో, మరే కారణలవల్లనో, ఫిబ్రవరి 11 వ తేదీన ఒకేకాలంలో రెండు ప్రోగ్రాములు నిర్ణయించబడ్డాయి ఒకటి వాణీమహల్‌లోని ఆంధ్రప్రజా నాట్యమండలి ప్రదర్శనాలు రెండవది వాహినీ స్టూడియోలో ప్రముఖతారలు ప్రొడ్యూసర్లు సోవియటు, చైనా, హంగరీ జెక్‌ఫిలిం ప్రతినిధులకు చేసే విందూ సన్మానమూ కొంత ఆలస్యం జరిననప్పటికీ, తమకోసం వేచి ఉన్న ప్రజలను నిరాశపరచకుండా ఎలాగో రెండు కార్యక్రమాలను సమన్వయ పరచుకొని ఈ ప్రతినిధి వర్గంవారు ప్రజానాట్యమండలి ప్రదర్శనలను చూచారు.

శ్రీ హరీంద్రనాథ చటోపాధ్యాయగారి అధ్యక్షతను వాణీమహల్‌లో ఫిబ్రవరి 11 వ తేదీ రాత్రి వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. ప్రతినిధులను ఆహ్వానిస్తూ హరీన్ దక్షిణ దేశం ప్రజాఉద్యమాలలోను, ప్రజా సంస్కృతీ రూపాలలోను భారతదేశానికంతకూ మార్గదర్శకం కాగలదన్నారు. హరీన్ స్వయంగా కొన్ని పాటలను భావోత్తేజితంగా పాడి వినిపించారు ఈ క్రింది ప్రదర్శనలు ప్రదర్శించబడినాయి

"శాంతి" [ముకాభినయం] రచన-అనిశెట్టి పాటలు-గిడుతూరి, అనిశెట్టి, టి. వి. కృష్ణ నృత్యం-గోపాలస్వామి.

"గొల్లసుద్దులు". రచన-కోగంటి.

"బుర్రకథ" (కష్టజీవి) రచన-సుంకర,

సైఁసైఁ (వీరనృత్యం) రచన-కోగంటి.

హిట్లర్ పతనం (వీధి భాగవతం) రచన-కోగంటి.

పంటసిరి నృత్యం పాటలు-సుంకర, నాజరు, కోగంటి

పాములవాని నృత్యం గోపాలస్వామి, భవానీ,

ఈ ప్రదర్శనాలకు శ్రీ చలపతిరావు, మోహనదాసుగారలు సంగీతాన్ని సమకూర్చారు.

## నటీనట వర్గం

పెరుమాళ్లు, నరసింహారావు, గిడుతూరి, గోపాలస్వామి, మిక్కిలినేని, నాగభూషణం, సాలార్, కుటుంబరావు, కోగంటి, కేశవరావు, గోపాలం, పరిపూర్ణ, సీత, అన్నపూర్ణ.

## నేపథ్యగాయకులు

గోపాలం, పరిపూర్ణ, చలపతిరావు

ఈప్రదర్శనాలను తుమ్మల వెంకటరామయ్యగారు ఆర్గనైజు చేశారు

బుర్రకథ శాంతి (మూకాభినయం) ఈ రెంటిలో కొన్ని భాగాలను రష్యన్ ప్రతినిధివర్గం మరుసటిరోజున వర్ణచిత్రంగా తీశారు "నిజమైన భారతదేశాన్ని ఇక్కడ చూస్తున్నాం ఇలాంటి ఉత్తమ ప్రదర్శనలను ఇంతవరకు చూడలేదు" అని వీరు అన్నారు. అనేకమంది టెక్నిషియన్లతోను, అభ్యుదయ రచయితలలోను, చిత్రకారులతోను ఇష్టాగోష్టి జరిపి తమ దేశంలోని ఫిలిమ్ పరిశ్రమను గూర్చి వివరించారు

# స్వీకారం

## శ్రీ జనాభ్యుదయశాఖ: కరపత్రం

ప్రతులకు శ్రీ జనాభ్యుదయ శాఖా కార్యాలయం.

గవర్నమెంటుహౌస్, మౌంట్‌రోడ్డు,మద్రాసు 2.

## దేవుని పుట్టుపూర్వోత్తరాలు

రచయిత గోరా.

వెల రు 0-5-0, ప్రతులకు · సంఘం పాఠక సమీక్ష, ప్రొద్దుటూరు

## అసావేరి

రచయిత . రావూరి భరద్వాజ.

వెల రు 0-12-0. ప్రతులకు . రోహిణీ పబ్లికేషన్సు, మారీస్‌పేట—తెనాలి.

## మైగరీబ్ హుఁ

రచయిత కవిరాజమూర్తి

అనువాదం : గిడుతూరి సూర్యం.

వెల . రు 1-0-0. ప్రతులకు · ప్రజాసాహిత్య పరిషత్తు. ఎ. 7,80, కుద్బిగూడ, హైద్రాబాద్ (దక్కన్)

## మనస్తత్వాలు :

రచయిత . రాంషా.

వెల . రూపాయి, ప్రతులకు కళాకేళీ ప్రచురణలు—సామల్‌కోట

## కిన్నెర

(నాల్గవ జన్మదిన సంచిక)

సంపాదకులు . పందిరి మల్లికార్జునరావు

సహాయ సంపాదకులు . పందిరి మీరాబాయి.

విడిప్రతి : 8 అణాలు.

ప్రతులకు · కిన్నెర, 16 జోన్స్‌స్ట్రీట్ మద్రాస్ 1.

## సంఘర్షణ : (గేయసంపుటి)

రచయిత : రెంటాల గోపాలకృష్ణ

వెల . ముప్పావలా.

ప్రతులకు రెంటాల గోపాలకృష్ణ, విజయవాడ

8వ పేజీ తరువాయి) జననం తన కవనంలో స్ఫురింపజెయ్యాలని నిశ్చయించుకున్నాడు.

ఇప్పటికి శ్రీ శ్రీ కవితావృక్షం వివిధ సారస్వతాలలో శాఖోపశాఖలుగా విస్తరించింది. ప్రూను మాత్రం తెలుగు సాహిత్యంలోనే వుంది. వేళ్లుకూడా శాఖోపశాఖలుగా జీవితపు లోతులలోకి తన్నుకొని అనేకానుభవాలను ఆహారంగా సేకరిస్తున్నాయి. అతను E- A Poe, Swinburne, Browning, Baudelaive మున్నగు కవులను మధించాడు. వారి టెక్నిక్ వారసత్వం ప్రకటించుకున్నాడు. గురజాడ ప్రవేశపెట్టిన విప్లవాన్ని అందుకున్నాడు.

శ్రీ శ్రీ విశాఖపట్టణంలో ఈ ప్రయత్నాలు చేస్తుఉంటే మద్రాసులో కొంపెల్ల జనార్దనరావు "యువలోకానికి ప్రతినిధి"గా "ఉదయిని"ని స్థాపించిందికిగాను పరిస్థితులతో పోరాడుతున్నాడు శ్రీ శ్రీ అతనికి ధైర్యం రవాణాచేశాడు మారుగా జనార్దనరావు శ్రీశ్రీకి ప్రోత్సాహాన్ని పంపించేడు

కనీసం ఒక్కడేనా తన ప్రయత్నాన్ని హర్షించేందుకున్నాడన్న ధైర్యంతో శ్రీశ్రీ ముందుకు సాగేడు. ఏమంటే ఆ రోజుల్లో "ప్రేయసి" ఇంకా కవిత్వాన్ని పరిపాలిస్తోంది యువకులు భావకవిత్వాన్ని తప్ప మరి దేన్నిచ్చినా తీసుకోలేనట్టు ముఖాలు ప్రదర్శిస్తున్నారు. కానీ ముందుకుసాగాడు శ్రీ శ్రీ

తాను చూచిన నరకలోకంలోంచి సోమరులు వినా అందరినీ "మరో ప్రపంచం" మార్గాన పట్టిందికి పిలుపు ఇచ్చాడు. మీరంతా ఒకటై మరో ప్రపంచాన్ని, మహాప్రపంచాన్ని ధరిత్రినిండా నింపండని కార్మిక కర్షకులని హెచ్చరిక చేశాడు. తిరుగులేని ప్రతిజ్ఞ తీసుకున్నాడు ఇది 1934 లో.

శ్రీ శ్రీ వ్యక్తిగత జీవితంలో చేదు రోజులు బిర్రబిగుసుకుంటున్నాయి. ఉద్యోగాలలో అసంతృప్తి. చేదామన్న పనికి అన్నీ విఘ్నాలే. కుడి ఎడమలముందు వెనకలదగా "ఉదయిని" ఆగిపోయింది తర్వాత జనార్ధనరావు మరణం. "తలవంచుకు వెళిపోయావా నేస్తం, సెలవంటూ ఈ లోకాన్ని వదలి" అని శ్రీ శ్రీ తన మహాప్రస్థాన గీతాలను జనార్ధనరావుకి అంకితము చేశాడు.

ఎన్నాళ్లు కాచుకొని కూచున్నా మరో ప్రపంచంకల నిజం కాలేదు. సరిగదా పెట్టుబడి సంఘాలు కుట్రనీ, కూహకాన్నీ పన్నుతున్నాయి. శాంతి వినాశనానికి హిట్లరు దుష్టశక్తుల్ని కూడ గట్టుకుంటున్నాడు. అంతర్జాతీయ పరిస్థితులమీద నల్లరంగు అలముకుంటున్నాది. శ్రీ శ్రీ "లే లే రష్యా" అని ఆలపించాడు.

వివిధ దేశాలు యుద్ధాన్ని పసికట్టాయి ప్రపంచం అట్టుడికి పోతున్నాది. వ్యక్తిగతంగా "నైరాశ్యం, వైఫల్యం"వాతబడ్డ శ్రీ శ్రీ కవితలో మరో మార్గాన్ని చూచుకోక తప్పింది కాదు, అందుకే మొదటి ప్రపంచ మహాయుద్ధానంతరం పాశ్చాత్య దేశాల కవుల ధోరణులకు లొంగిపోవడం ప్రారంభించాడు. రకరకాల ఇజాలను వెతికాడు, తనెక్కడేనా నిలిచిందికి చోటు దొరుకుతుందేమో అని.

సర్రియలిజంలో ఒక గూడు అతనికి కని పించింది.

అంతర్జాతీయంగా కుట్రలు పూర్తిచేసుకుని దేశాలు యుద్ధంలోకి దిగాయి, శ్రీ శ్రీ తన గదిలో ఒంటరిగా నిద్రకు వెలియై కూర్చొని ఒక "కేక" వేశాడు ఆ కేక వేశాక అతడు జగన్నాధుని రధచక్రాల ఆగమనాన్ని చూశాడు, ఈ యుద్ధముతో అటో అటో తెగి పోతుందని రైతు–కూలీ ప్రజారాజ్యస్థాపన నిశ్చయమని ఉద్ఘాటించాడు

ఇంతతో తన పని అయిపోయిందని శ్రీ శ్రీ సర్రియలిజంలోనికి నిష్క్రమించాడు నాటి నుండి నేటిదాకా అశాంతిలో ఈదుతు న్నాడు అందని దేనికోసమో వేటాడు తున్నాడు.

కానీ. శ్రీ శ్రీ పని అయిపోలేదు అతను ఏ బాధలు, ఏ గాధలు అవగాహన చేసుకొని మహాప్రస్థానగీతావళి రచించాడో ఆ బాధలు, ఆ గాధలు ఇంకా సంఘంలో విలయ తాండవం చేస్తున్నాయి పరిస్థితులు అప్పటికన్నా దుర్భ రంగా ఉన్నాయి అభ్యుదయాన్ని వాఛించే వారు అనేకులు నిరపరాధులై చెరసాలలో చిక్కుతున్నారు లోహ రాక్షసుల పదఘట్ట నచే కొన ప్రాణంతో కనలేవాళ్లు కష్టం చాలక కడుపుమంటచే తెగించి సమ్మెలు కడు కున్నారు నానాటికీ కూటికీ గుడ్డకీ కరువై పోతున్నది పౌరహక్కులు కూడా ఏహ్యమై పోతున్నాది స్వార్థపరులు మత విభేదాలను ప్రజలలో రెచ్చగొట్టి సామ్రాజ్యవాదులు కొత్త కుట్రలని పన్ని తమ జండాలనింకా ఎగుర వేస్తూనే ఉన్నారు. దేశం అశాంతికీ, అరాజ కానికీ ఎర కాబోతున్నాది.

ఈ భీభత్సాలను మనం సమూలంగా నాశనం చేసి వర్గరహిత స్వర్గాన్ని నిర్మించు కోవాల దానికి కవులే నాయకత్వం వహించాలి.

ఇట్టి పరిస్థితులలో ఏ మహాకవీ ఊరు కోడు, కవి హృదయంలో ఉండే విపంచి మీద సమకాలిక పరిస్థితులు ప్రసరించిన వెంటనే తంత్రులు స్పందించక మానవు, కాబట్టి శ్రీ శ్రీ తన క్ష్వేళారుతాన్ని తిరిగీ అందుకో గలడు. తన స్థానంలో నిలబడి పర్జన్య శంఖాన్ని పలికించగలడు.

శ్రీ శ్రీ కవితా వృక్షం పూర్తి పరిణా మాన్ని పొందింది, ఇంక ఊడల్ని వెయ్య డమే తరవాయి. ఆ ముహూర్తం ఆగమించే సూచన లగపడుతున్నాయి Surrealism ApocalyPticism, Existentialism ఇవన్నీ పరిశోధనాగారాలు మాత్రమే. వీటినుండి సారాన్ని సేకరించి తన విత్తనాలని మళ్లా ఏ నేలలో మహాప్రస్థానాన్ని నాటేడో ఆ నేల లోనే జల్లుతాడు వివిధ అభ్యుదయ ఉద్య మాల ఎరువుల్ని వాడుకుంటాడు

శ్రీ శ్రీ ఎల్లప్పుడూ ఆకుపచ్చగా ఉండే చెట్టు వేళ్లు సుస్థిరంగా సంప్రదాయంలో పాతుకుని ఉన్నాయి. ఆకులు సూర్యకిరణా లని పీల్చుకుంటున్నాయి కలకాలం 30 ఏళ్ల వయస్సుతో ఈ చెట్టు అనేక ఉద్యమాలకు నీడ నిస్తుంది.

(అభ్యుదయనుండి)

—

ఒక్కసారి మేల్కొన్నారు అందుకు ఎవరి ఒత్తిడీ, ప్రోత్సాహమో తెలియదు ఆలస్యంగానైనా మేల్కొన్నందుకు సంతోషించాల్సిందే. కాని ప్రజానాట్యమండలి కార్యక్రమానికి భంగం కలిగేటట్లు. ఒకేరోజున మరో కార్యక్రమం ఏర్పాటు చేయబడింది అది వాహినీ స్టూడియోలో పై ప్రతినిధులకు సన్మానమూ విందూ. కార్య క్రమంలో ఇలాంటి ఘర్షణకు బాధ్యులు సినీ టెక్నీషియన్ల సంఘమో, లేక శ్రీనివాసన్‌గారో (సెంట్రల్ సెన్సార్ బోర్డుకు మద్రాసు ప్రతినిధి) తెలియదు.

### సోషలిస్టు, ప్రజాతంత్ర దేశాలపట్ల అఖండ గౌరవం

ఈ మహోత్సవంలో సోవియటు, చైనాల పట్ల తదితర ప్రజాతంత్ర దేశాలపట్ల చూపెట్టిన గౌరవం సాటిలేనిది చైనా, రష్యా, జక్, హంగరీ దేశాల ప్రతినిధులకు ప్రజా సంస్థలు అఖండ సన్మానం చేశాయి ఇంగ్లండమెరికాల ప్రతినిధుల గొడవ పట్టించుకున్న వారు లేరు కొందరు వ్యాపరస్తులను మినహాయించితే అక్కడక్కడ కొన్ని టీ పార్టీలు, డిన్నర్ పార్టీలు జరిగినా అవి ప్రజలకు సంబంధం లేని సన్మానాలే ఇక సోవియటు,

శాంతి, కష్టజీవి ప్రదర్శనాలకు సంగీతం సమకూర్చినవారు.



పరిపూర్ణ, రాధాకృష్ణ, చలపతిరావు, గోపాలం.

చైనా, జక్, హంగరీ దేశాల చిత్రాలపట్ల ప్రజలు విశేష ఆదరణాన్ని చూపెట్టారు.

సభలూ-సన్మానాలూ

అంతర్జాతీయ ఫిలిమ్ ప్రదర్శనోత్సవాన్ని మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి వి రాజమన్నార్ గారు ప్రారంభించారు

తమ కిచ్చిన అఖండ స్వాగతానికి ఆయా దేశ ప్రతినిధులు జవాబు చెప్పారు భారత దేశ ప్రజలకు, ఫిలిమ్ పరిశ్రమలో నిమగ్నులయినవారికి, తమ దేశాల తరఫున అభినందనలను తెలియజేశారు చైనా ప్రతినిధి ఇలా అన్నాడు. "మన రెండు దేశాలూ చలన చిత్రకళ విషయమై పరస్పర భావాలను తెలుసుకోవడం ఈ మద్రాసు ఉత్సవంతో ప్రారంభం కాగలదని ఆశిస్తున్నాను చైనాలో ఫిలిమ్ పరిశ్రమ ప్రజలకు చెందింది ప్రజల జీవితాలను పోరాటాలనూ చైనా చలన చిత్రాలు ప్రతిబింబించుతాయి."

సోవియటు తరఫున సెమనావ్ మాట్లాడుతూ "మీరిచ్చిన స్వాగతం ఇండియాలోని ఫిలిమ్ వర్కర్లు సోవియటు స్నేహితులని తెలియజేస్తుంది, ఈ ఉత్సవం మన రెండు దేశాలమధ్య సుహృద్భావాన్ని పెంపొందించ గలదని ఆశిస్తున్నాను, మా ఫిలిమ్‌ల ద్వారా ప్రపంచ శాంతికై కృషి సాగించుతాము."

నిజమైన రాయబారులు కళాకారులే

ఫిబ్రవరి 11 వ తేదీన ట్రిప్లికేన్ బీచ్‌లో సోవియటు, చైనా, జక్, హంగరీ ప్రతినిధులకు వివిధ ప్రజా సంఘాల తరఫున అఖండ సన్మానం జరిగింది, సభకు లక్షకుపైగా జనం వచ్చారు. యన్ యస్. క్రిష్టన్ (సుప్రసిద్ధ తమిళ నటకుడు) అధ్యక్షత వహించాడు ప్రజా నాట్యమండలి, మద్రాసు విద్యార్థి, శాంతి, అభ్యుదయ రచయితల సంఘాల తరఫున ఆహ్వానించుతూ శ్రీ హరీంద్రనాథ చటోపాధ్యాయ ఇలా అన్నారు

"ఏ దేశానికైనా నిజమైన రాయబారులు కళాకారులే లక్షలాది ప్రజలలో యుద్ధమంటే విద్వేషాన్నికల్గిస్తూ మీ చిత్రకళ శాంతి సాధనకు వినియోగపడుతూంది భారతీయులు మీ దేశాలతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకొన గోరుతున్నారు. అభ్యుదయకర భావాలు గల కళాకారులూ, మేధావులూ, విభిన్న దేశాల మధ్యగల అడ్డంకులను తొలగించ గలరని ఆశిస్తున్నాను సాంస్కృతిక ఐక్యత అనే వేదికపైన,మన దేశాలు అవరోధాలు లేకుండా కలిసి మన సౌఖ్య సంపదలను ఇచ్చిపుచ్చుకొనే రోజులు వస్తున్నాయి, ఈనాడు చరిత్ర నూతన మానవుని సృష్టించుతోంది అలాగే మానవుడు మరలా నూతన చరిత్రను లిఖిస్తున్నాడు - సుఖప్రదమైన ఐక్యమానవ చరిత్రను నిర్మిస్తున్నాడు."

చైనా ప్రతినిధివర్గ నాయకుడు వూ-ఇన్-సీన్ స్వాగతానికి తమ కృతజ్ఞత తెలియజేస్తూ ఇలా అన్నారు

"ఇండియా, చైనాలమధ్య స్నేహం సుస్థిరం కావాలని ఆశించుతున్నాను, చైనాలో ప్రజాప్రభుత్వం స్థాపించిన వెంటనే ఫిలిం పరిశ్రమలో అత్యంత శ్రద్ధవహించింది వివిధ జాతులమధ్య స్నేహభావాన్ని పెంపొందించి ఆసియాలో సుస్థిర శాంతిని నెలకొల్పడమే మా ఆశయం"

రష్యా సినిమాటోగ్రఫీ ఉపమంత్రి సెమనావ్ తమ సన్మానానికి సమాధానమిస్తూ ఇలా అన్నారు

"సోవియటు యూనియన్‌లో ఫిలిమ్ కళ మానవ సౌఖ్యానికీ సంపదకూ కృషి చేస్తుంది

"ఈ ఫిలిమ్ ప్రదర్శనోత్సవం మన ఉభయదేశాల ప్రజలమధ్య స్నేహం మరింత దృఢపరచగలదని నమ్ముతున్నాను."

జెమినీ స్టూడియోలో ఫిలిమ్ నిర్మాణంపై జరిగిన గోష్టిలో సెమనోవ్ ఈ క్రింది వివరాలను తెలియ జేశాడు



"వయారిభామ"లో వంగర

## సోవియట్ ఆదర్శం

సోవియట్ యూనియన్‌లో ప్రభుత్వాధీనంక్రింద ఉన్న ఫిలిమ్ పరిశ్రమ లాభదాయకంగా ఉంది దానికి ప్రత్యేకంగా బడ్జెటులో కొంత నిధి పొందుపరచబడివుంది. ఆదాయంకూడా బాగానే వస్తూంది. కాని డబ్బు ఒక్కటే ప్రధానంకాదు. ప్రజలకు సహాయపడి విజ్ఞానవంతులుగాచేసే సాధనం ఫిలిమ్ అని రష్యా భావిస్తున్నది.

ప్రస్తుతం రష్యాలో 65 వేల సినిమాలున్నాయి. అన్నీ ప్రభుత్వ యాజమాన్యానే నడుస్తున్నాయి. సినిమా పరిశ్రమలలో లక్ష 38 వేలమంది పనిచేస్తున్నారు. మాస్కోలోని కేంద్రసంస్థలోను, ఇతర హైస్కూల్సులోను టెక్నికల్ తర్ఫీదును ఇస్తారు సోవియట్‌లోని విభిన్నరాష్ట్రాలు తమ తమ మాతృభాషలలో ఫిల్ములను తీస్తాయి ఇవి ఇతర భాషలలోకూడా డబ్ చేస్తారు ఇపుడు సంవత్సరానికి 500 ఫిల్ములు తీయబడుతున్నాయి

కేవలం వినోదం నిమిత్తం ఫిల్ములను మీ దేశంలో తయారుచేస్తారా అన్న మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ సెమనావ్ ఇలా అన్నాడు

"కేవలం వినోదార్థం అంటే ఏమిటో మాకు తెలియదు కేవలం వినోదం అంటే మీ ఉద్దేశంలో అర్థరహితమైన ప్రేమించు కోడాలూ, దొంగతనాలూ, ఖూనీలు ప్రేరే పించే విషయాలూ, అలాంటి అవినీతికర విషయాలే అయితే, వాటిలో మాకు ఆసక్తి లేదు వాటిని ప్రోత్సహించంకూడా. మానవత్వంలోని మహత్తరగుణాలను చూపడానికి మేము ప్రయత్నిస్తాము ఇంతేగాదు మంచి జీవితాన్ని ఎలా సాగించాలోకూడా చూపుతాం ఇలాంటి చిత్రాలను తీశాం అవి వినోదకరం గానే వున్నాయి మొత్తం ఫిల్ములలో కామెడీలు 100 కి 5 లేక ఆరు ఉన్నాయి ముమ్ముందు ఇవి వ్రాసే రచయితలు అభివృద్ధి చెందవచ్చు కథా, డాక్యుమంటరీ ఫిల్ములకు ప్రజలు డబ్బు చెల్లించాలి. కాని విద్య, విజ్ఞాన (సైన్సు) విషయాలకు సంబంధించిన ఫిల్ములకు డబ్బు చెల్లించనవసరంలేదు "

12 వ తేదీన జరిగిన పత్రికా విలేఖరుల గోష్టిలోకూడ సెమనోవ్, ఇదివరకు వివిధ సభలలో చెప్పిన విషయాలనే పునరుద్ఘాటించాడు. "మాకిచ్చిన స్వాగతాలను జూస్తే, ఇండియా రష్యాలమధ్య స్నేహాన్ని భారతీయులు వాంఛిస్తున్నారని స్పష్టమౌతుంది "ఇనుపతెర" ఏమీ లేదని వారు గ్రహించినట్లు నిశ్చయమౌతుంది రెండు దేశాలమధ్య సంస్కృతీ స్నేహసంబంధాలను మరింత దృఢపరచుకోవాలనే వాంఛ ప్రస్ఫుటమౌతోంది ఇక్కడ చూచినదంతా మా ప్రజలకు మేము తెలియజేస్తాం."

టెక్నికల్ పరికరాలను. ముడి ఫిలిమ్‌ను సహాయం చేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందని, ఇలాంటి విషయాలను మాస్కోలో జరుగనున్న ఆర్థిక మహాసభలో చర్చించవచ్చుననీ సెమనోవ్ తెలియజేశాడు. ఉభయ దేశాలకూ ఉపయోగకరమైన కొన్ని డాక్యుమెంటరీ చిత్రాలను తీయడానికి తాము ముగ్గురు కేమరా నిపుణులను (ఒకరు స్త్రీ) పంపుతామనీ, ఈ విషయమై ఫిలిం డివిజన్‌తో సంప్రదింపులు జరుగుతున్నాయనీకూడ తెలియజేశాడు

మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ సెమనోవ్ ఇలా అన్నాడు

"హాస్యం అనేదానిని పెట్టుబడిదారీ దేశాలు అర్థంచేసుకొనే విధానానికి మాకూ భేదంఉంది మా ఫిల్ములలో హాస్యంలేదనడం సత్యదూరం మేము ఉదాత్తస్వభావాలను చిత్రించే పాత్రలకు ప్రధానమిస్తాము కాని సెక్స్ మొదలైన వాటికి కాదు.

"ఇతరదేశాల సంస్కృతీ, జీవితాలపట్ల మాకాసక్తివుంది; మీ రామాయణం అనువదించి అచ్చువేశాం. నలదమయంతివంటి కథలు చరిత్రాత్మకమైన అశోక చక్రవర్తి గాథలలో మాకు అభిరుచివుంది.

"మాకు కల్చరల్ టాకీస్ అంటూ ఉంటుంది. కాని అది కొన్న టిక్కట్ల విలువలో 100 కి మూడుకన్న హెచ్చుదు."

పైన వివరించిన వివిధసభలలోని ప్రసంగాలవల్ల సోవియట్ ఫిలిమ్ పరిశ్రమ సమాజానికి దేశానికి ఏవిధంగా ఉపయోగపడేదీ స్పష్టమయింది. ఇతరదేశాలతో స్నేహసౌభ్రాతృత్వాలను ఎంత గాఢంగా అది వాంఛిస్తున్నదీ స్పష్టమయింది.

ఇక ఇక్కడ ప్రదర్శించబడిన చిత్రాలను ఈ క్రిందివిధంగా విభజింపవచ్చు. (1) రష్యన్ చిత్రాలు, (2) జక్-హంగరీ చిత్రాలు, (3) ఇటలీ-జపాను, (4) చైనా, (5) ఆంగ్లో-అమెరికన్-ఫ్రెంచి చిత్రాలు. (వీటిపై సమగ్రసమీక్ష వచ్చే సంచికలో)

వాహినీ స్టూడియోలో అఖండ సన్మానం

ఫిబ్రవరి 11 వ తేదీ రాత్రి వాహినీ స్టూడియోలో అంతర్జాతీయ ఫిలిం ప్రతినిధులకు అఖండ సన్మానం జరిగింది. స్టూడియో ఆవరణమంతా పూలతోరణాలతోను, రంగుల దీపాలతోనూ అలంకరించారు సుప్రసిద్ధ సినిమాతారలూ, ప్రొడ్యూసర్లూ, డైరెక్టర్లూ తదితర ప్రముఖులూ విచ్చేశారు

మొదట చైనా ప్రతినిధులకు బి యన్. రెడ్డిగారు స్వాగతం ఇచ్చారు మల్లీశ్వరి చిత్రాన్ని చూపించారు మల్లీశ్వరి నాయికా నాయకులులగు భానుమతి, యన్ టి. రామారావులను పరిచయం చేశారు

రష్యా, జక్, హంగరీ ప్రతినిధులు రాగానే సన్మానోత్సవం ప్రారంభమయింది మొదట బి. యన్. రెడ్డిగారు సన్మాన పత్రం సమర్పించారు. తర్వాత ఆయా సంస్థల తరఫున డైరెక్టర్లూ, తారలూ ప్రతినిధులను గులాబి దండలతో సన్మానించారు. వీరిని డైరెక్టర్ ప్రసాద్ క్లుప్తంగా పరిచయం చేశారు. ఈ కింది సంస్థల తరఫున ఈ క్రిందివారిచే సన్మానం సమర్పించబడింది

విజయా ప్రొడక్షన్సు కె వి రెడ్డి
వాహినీ ప్రొడక్షన్స్: బి. యన్. రెడ్డి
వాహినీ పిక్చర్స్: బ్రిజమోహన్ దాస్
వాహినీ స్టూడియోస్: బి నాగిరెడ్డి

(మిగతా ప్రక్క పేజీలో)

(2 వ పేజీ తరువాయి) శిష్యులే కళోపాసకులే, రసజ్ఞులే కాని వారి ఆధ్వర్యానే "వజ్రాయుధం" లాంటి ఉత్తమకవిత నిషేధించబడింది. "మా భూమి" నాటకప్రదర్శనం నిషేధించబడింది. "అల్లూరి సీతరామరాజు" లాంటిబుర్రకధలు ప్రదర్శనార్హం కాకుండా పోయాయి. ఇలా చెప్పవలసివస్తే ఇంకెన్నో.

మన సారస్వతం, సంస్కృతీ, దమనరాక్షసికి గురికాకుండా ఉండాలంటే, శాసన సభలలో శ్రీశ్రీ వంటి కవులు "భువనఘోషకు గొంతువిచ్చి మ్రోయ"వలసిన అవసరం ఎంతేనా ఉంది

"విషాదాంధ్ర" స్థితి ఉగ్గడించిన శ్రీశ్రీ విశాలాంధ్ర నిర్మాణానికై పాటుబడతారు మన విద్యావిధానాభివృద్ధికి కృషిచేస్తారు. మన సంస్కృతీ సారస్వత రక్షణకు అభ్యుదయానికీ తన శక్తినంతా ధారవోస్తారు

పట్టభద్రులంతా శ్రీశ్రీకి తమ మొదటి వోటు నిచ్చి కౌన్సిల్‌కు ఎన్నుకొని, ఆంధ్ర మహాకవిని ఆవిధంగా సన్మానించి తమ ధర్మాన్ని నెరవేరుస్తారని ఆశించుతున్నాం.


## ఉదయిని చందా వివరం

| | |
|---|---|
| సంవత్సరం | రు. 6-0-0 |
| అర్ధసంవత్సరం | రు. 3-8-0 |
| విడి ప్రతి | రు 0-4-0 |

ఇతర వివరాలకు, మేనేజరు,

ఉదయిని

1. పోరూరు సోమసుందరముదలి వీధి,

టి. నగర్ మద్రాసు-17

భరణీపిక్చర్సు భానుమతి
రాగిణీ ఫిలిమ్స్ కాంతకుమారి
అంజలి పిక్చర్సు అంజలీదేవి
ప్రకాష్ ప్రొడక్షన్స్ వరలక్ష్మి
అసోసియేటెడ్ ప్రొడక్షన్స్ రామవర్మ తాంబురన్
నారాయణ అండ్ కో పార్థసారథి(పట్టన్న)
యువ పిక్చర్సు శేషాచలం చెట్టియార్
రాధాకృష్ణ ఫిలిమ్స్ కె సుబ్రమణ్యం
ప్రసాద్ ఆర్ట్. ప్రొడక్షన్స్ ప్రసాద్

ప్రతినిధులందరూ తమను సన్మానించ వచ్చిన వారందరితో ఖులాసాగా మాటాడుతూ ఛలోక్తులాడుతూ కలిసిమెలిసివ్యవహరించారు. ఆఖరున సన్మానించవచ్చిన నాగిరెడ్డిగారిని కౌగలించుకొని, మోపెడెత్తున తమపైనున్న పూలమాలలతో తిరిగి వారిని ముంచివేశారు తర్వాత విందూ, సావిత్రి నృత్యప్రదర్శనమూ జరిగాయి వాహినిలో తయారైన అవుతూన్న కొన్ని ఫిల్ములను చూపుటతో ఈ కార్యక్రమం పూర్తి అయింది

ఇదే రాత్రి ఆంధ్రప్రజా నాట్యమండలి ప్రదర్శనాలు వాణీమహల్‌లో జరిగాయి (వివరాలను వేరే ప్రచురించాం ) ఈ ప్రదర్శనాలలోని కొన్ని ఘట్టాలను మరునటి రోజున వర్ణచిత్రంగా తీసినపుడు, వాహినీ స్టూడియో వారు, అవసరమైన సామగ్రి సహకారమూ ఇచ్చి తోడ్పడ్డారు.

* * *

భారతలక్ష్మీవారి "ప్రియురాలు" ఫిబ్రవరి 20 న విడుదలయ్యె, రెండవవారం నడుస్తూంది

* * *

ఫిబ్రవరి 29 న విజయావారి "పెళ్లిచేసి చూడు" అనే హాస్యరసభరిత చిత్రం విడుదల అయింది.

* * *

మూడునెలలో అట్టహాసం, ఆర్భాటం లేకుండా చడీచప్పుడుగాకుండా తీసిన వినోదా వారి "శాంతి" లోని రైతుకూలీలకు సంబంధించిన ఘట్టాలు, కథా సంవిధానం ఎలా ఉన్నా, బాగా ఆకర్షించి, "శాంతి" ఆంధ్రదేశమంతటా విజయవంతంగా నడుస్తోంది

* * *

"పీపుల్సు ఆర్ట్ ప్రొడక్షన్స్" వారు "పల్లెటూరు" ఔట్‌డోరు షూటింగు కృష్ణాజిల్లా పల్లెటూళ్లలో జరుపుకుని ఇటీవలనే సెట్‌పైకి వెళ్ళారు

* * *

భరణీవారి "ప్రేమ" మార్చిలో విడుదల చేయడానికి సర్వసన్నాహాలూ జరుపుతున్నారు

* * *

సుప్రసిద్ధ నటుడు డాక్టర్ రాజారావుగారి ఆధ్వర్యాన రాజా ప్రొడక్షన్స్‌వారు "పుట్టిల్లు" తీయ సంకల్పించారు రచన సుంకర, వాసిరెడ్డిగార్లు సుప్రసిద్ధ కేమరామాన్ వి యన్ రెడ్డి (బొంబాయి) ఫొటోగ్రాఫీ శాఖను నిర్వహించుతారు

Printed by P S Venugopala Swamy Naidu at Vinodan Press, 33, Jones St. Madras
Published by K Somi Reddy, 56, Lake View Road, T. Nagar Madras—17.
Editor TUMMALA VENKATA RAMAIAH.

Wrapper Printed at Rao Printers, No 3 Nainiappan St, Mannady, Madras—1




విజయ వారి

# పెళ్లి చేసి చూడు

నటులు జి వరలక్ష్మి, ఎన్ టి. రామారావు,
సావిత్రి, జోగారావు, దొ ర స్వా మి.
డా॥ శివరామకృష్ణయ్య, రంగారావు.
పుష్పలత, వెంకయ్య, కుందు, బేబీ
గిరిజ, బాలకృష్ణ, పద్మనాభం వగైరా.

డైరెక్టర్....ప్రసాద్ . . . . నిర్మాతలు...నాగిరెడ్డి & చక్రపాణి




డిస్ట్రిబ్యూటర్లు

ఆంధ్ర గోకుల్ కృష్ణా విజయవాడ నైజామ్ ప్రీమియర్ సికింద్రాబాదు